WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : సోమవారం, 8 జూలై 2024

సంపుటి: 14, సంచిక: 94, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## అమ్మవారికి పూజలు చేసిన మంత్రులు



02

## తెలంగాణకు ఎల్లో అలెర్ట్ జారీ



02

# రాజీనామా చేస్తేనే.... బిజెపిలోకి రావాలి

## ప్రజలను రెచ్చగొట్టే అవకాశం కేసీఆర్‌కు ఇవ్వద్దని విజ్ఞప్తి

ఈడీ సిబిఐ కేసులుంటే పార్టీలోకి రానివ్వం

చిత్త శుద్ధితో వ్యవహరిస్తే విభజన సమస్యల పరిష్కారం

రామాయణ్ సర్క్యూట్ కింద కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాల అభివృద్ధి

కరీంనగర్-హసన్‌పర్తి మధ్య రైల్వే లేన్ సర్వే

విభజన సమస్యలను పరిష్కరించి అవకాశం ఉన్నా..

కఠినం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

### కేకేతో రాజీనామా చేయించిన కాంగ్రెస్, ఎమ్మెల్యేలతో ఎందుకు చేయించడం లేదు



**కరీంనగర్ జూలై 7 (నిఘా న్యూస్):** బీజేపీలో చేరాలంటే పార్టీ నియమాలు పాటించాల్సిందేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తేల్చి చెప్పారు. ఇతర పార్టీల తరపున గెలిచిన ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పదవులకు రాజీనామా చేసి బీజేపీ లో చేరాలన్నారు బండి సంజయ్. ఈడీ, సీబీఐ కేసులున్న నేతలను బీజేపీలోకి తీసుకునే ప్రసక్తే లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ కింద అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలోనే కరీంనగర్-హసన్‌పర్తి మధ్య రైల్వే లేన్ సాధ్యా సాధ్యాలపై సర్వే పనులు పూర్తి అయ్యాయన్నారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో మీడియా ఇష్టాగోష్టిలో బండి సంజయ్ ముచ్చటించారు. గత కేసీఆర్ సర్కార్ విభజన చట్టంలోని పలు అంశాలను గాలికి వదిలేసిందన్నారు. పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నా రాజకీయ లబ్ది కోసం మరింత జఠిలం చేశారన్నారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సఖ్యతతో ఉన్నారు. చిత్తశుద్ధితో వ్యవహరిస్తే విభజన సమస్యలకు త్వరలోనే పరిష్కారం దొరికే అవకాశముంది. మరోవైపు ఈ భేటీని అడ్డం పెట్టుకుని మళ్లీ ప్రజలను ఎట్లా రెచ్చగొట్టాలా అని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆ అవకాశం ఇవ్వొద్దని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండి సంజయ్ సూచించారు. ఈడీ, సీబీఐ సంస్థల విచారణలతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అవినీతి పరులను ఉపేక్షించే ప్రసక్తే లేదు. ఈడీ కేసులున్న వాళ్లు, ఈడీ, సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న నేతలను బీజేపీలోకి చేర్చుకునే అవకాశం లేదన్నారు. ఇతర పార్టీల నుండి గెలిచిన ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తేనే బీజేపీలో చేర్చుకుంటామన్నారు. ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రజా ప్రతినిధులను అనర్హులుగా చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ పత్ర్ పేరుతో ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఎంపీ కేశవరావుతో రాజీనామా చేయించిన కాంగ్రెస్ నేతలు, ఆ పార్టీలో చేరిన ఇతర పార్టీల ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదన్నారు. పార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఒకవేళ ఉప ఎన్నికలు జరిగితే, ఖచ్చితంగా అన్ని స్థానాల్లో బీజేపీయే గెలుస్తుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం

### తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కళ్లు

### ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు వ్యాఖ్యలు



**హైదరాబాద్ జూలై 7 (నిఘా న్యూస్):** తెలుగు రాష్ట్రాల ప్రజలు కలిసి ముందుకెళ్లాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రెండు రాష్ట్రాలు గొడవలు పెట్టుకుంటే నీళ్లు రావని, సమస్యలు పరిష్కారం కావని, అభివృద్ధి జరగదని తెలిపారు. ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారిగా వచ్చారు. ఈ సందర్భంగా మిగతా2లో..

### జగన్నాథుని రథయాత్రకు

# హాజరైన రాష్ట్రపతి



**పూరీ జూలై 7 (నిఘా న్యూస్):** ఒడిశాలోని పూరీ జగన్నాథుని విశ్వప్రసిద్ధ రథయాత్ర భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఆదివారం సాయంత్రం వైభవంగా ప్రారంభమైంది. ఒడిశాతో పాటు దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు రథయాత్రను వీక్షించేందుకు తరలి రావడంతో పూరీ పట్టణం మిగతా2లో..

# షురువైన బోనాల జాతర

### జగదాంబికకు తొలి బోనం

### గోల్కొండ బోనాలు, పోటెత్తిన భక్తులు



**హైదరాబాద్ జూలై7 (నిఘా న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బోనాల జాతర ప్రారంభమైంది. శ్రీ శ్రీ జగదాంబిక మహంకాళీ గోల్కొండ బోనాల ఉత్సవాల నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్పీకర్ గడ్డం ప్రసాద్ , మంత్రులు కొండ సురేఖ , పొన్నం ప్రభాకర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ, కలెక్టర్ అనుదీప్ బోనాలను అధికారికంగా ప్రారంభించారు. ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించారు. లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి పట్టు వస్త్రాలు, తొట్టెలు ఊరేగింపు గోల్గొండ కోట వరకూ సాగింది. చారిత్రక మిగతా2లో..

# మీరు చేస్తే సంసారం.. మేము చేస్తే వ్యభిచారమా..!

### నిరంజన్ రెడ్డి లేఖ రాయాల్సింది రాహల్ గాంధీకి కాదు

బీజేపీతో అంట కాగి రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కినప్పుడు కేసీఆర్‌కు లేఖ రాసి ఉండాల్సింది

అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడు

సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జూపల్లి

02



### ఆత్మహత్యాయత్నం చేసిన

# ఎస్సై మృతి

### హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి



*అశ్వారావుపేట జులై 7(నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీను (38) మృతి చెందారు. గత నెల 30న గడ్డి మందు తాగి* మిగతా2లో..

### పుట్టింది బతకడానికి

# చావడానికి కాదు

### రైతు ఆత్మహత్య బాధాకరం

నిష్పాక్షికంగా విచారణ.. బాధ్యులపై కఠిన చర్యలు

మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం జులై 7(నిఘా న్యూస్):** జిల్లాలోని చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన చేపల సొసైటీ,ఇరిగేషన్ కు సంబంధించి తన భూమి, వేసినటువంటి మెరకను తొలగించారని రైతు ప్రభాకర్ మనస్థాపన చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు మీడియా ద్వారా మిగతా వారిద్వారా తెలిసింది. రైతు తండ్రి తో మాట్లాడాను, వారి మిగతా2లో..



# నేటి నుంచి ఏపీలో ఉచిత ఇసుక

### మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటన

*అమరావతి జూలై 7 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేపటి (సోమవారం) నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి రాబోతుంది. ఇప్పటికే సీఎం చంద్ర బాబు ఆదేశాలతో అధికారులు ఈ ఉచిత ఇసుక విధానానికి సంబంధించిన కార్యాచరణను రెడీ చేశారు. ముందుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నిల్వ కేంద్రాల్లో ఉన్న ఇసుక డంప్‌ల నుంచి ఇసుకను అందిస్తారు. అయితే, ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఫ్రీగా ఇసుకను అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఉచిత ఇసుకపై ఏపీ మంత్రి* మిగతా2లో..

### ఆల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో

# పేలిన బాయిలర్

### పలువురు కార్మికులకు గాయాలు

ఆరా తీసిన చంద్రబాబు నాయుడు



**అమరావతి జూలై 7 (నిఘా న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా, బోదవాడలోని సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మిగతా2లో..

# ఛార్‌ధామ్ యాత్ర నిలిపివేత

### ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు



*డెహ్రాడూన్ జూలై 7 (నిఘా న్యూస్): భారీవర్షాల కారణంగా ఛార్‌థామ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఛార్‌థామ్ యాత్రను నిలిపివేస్తునట్టు ఉత్తరాఖండ్ ప్రభుత్వం* మిగతా2లో..

# షురువైన బోనాల జాతర

(మొదటిపేజీ తరువాయి)

గోల్కొండ కోటలో కొలువైన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మకు తొలి బోనం సమర్పించడంతో ఉత్సవాలు మొదలయ్యాయి.

హైదరాబాద్ మహా నగరంలో వైభవంగా జరిగే బోనాల వేడుక చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో అమ్మవారికి తొలిబోనం సమర్పించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తులు పూనకాలు, పోతరాజులు విన్యాసాలతో గోల్కొండ పరిసర ప్రాంతాలు మారుమోగాయి. ఈ రోజు మొదలైన బోనాల సందడి ఆషాడం మాసం ముగిసేవరకూ ఘనంగా జరగనున్నాయి..ఆఖరి రోజు గోల్గొండ కోటలోనే ముగింపు ఉత్సవాలు జరగనున్నాయి.అంటే మొదటి పూజ చివరి పూజ గోల్కొండ జగదాంబ అమ్మవారి ఆలయంలోనే





### జూలై 29న 'రంగం'

ఈ నెల 21న లష్కర్ సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి బోనాలు, ఈ నెల 28న పాతబస్తీ లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాలు జరుగుతాయి. పాతబస్తీలో 11 రోజుల పాటు ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతాయి. సింహవాహిని మహంకాళి ఆలయంతో పాటూ ఉప్పుగూడ మహంకాళి ఆలయం, హరిబౌలి అక్కన్న మాదన్న ఆలయాల్లోనూ బోనాలు సమర్పిస్తారు. ఈ నెలలో ప్రతి గురువారం, ఆదివారం బోనాల వేడుకలు నిర్వహిస్తారు. ఇక సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి ఆలయంలో జరిగే బోనాలకు ఘనచరిత్ర ఉంది. 1814 నుంచి అక్కడ బోనాల ఉత్సవాలు కొనసాగుతున్నాయి. జూలై 29న రంగం నిర్వహించనున్నారు. అంబారీపై అమ్మవారి ఊరేగింపు, పలహారం బండ్ల ఊరేగింపు నిర్వహిస్తారు.

### ఓ వైపు భక్తి - మరోవైపు ఆరోగ్యం

ఆషాడమాసం అంటే వానలు కురిసే సమయం అంటువ్యాధులు విజృంభించి అనారోగ్యం పెరిగే సమయం. ఈ వ్యాధుల నుంచి రక్షించమ్మా అని వేడుకుంటూ అమ్మ ప్రసాదించిన ఆహారాన్ని ఆమెకు కృతజ్ఞతతో సమర్పించే భోజనమే బోనం. అందుకే ఈ క్రతువు కోసం వినియోగించే వస్తువులన్నీ వైరస్ లను తరిమేసేవే, వేపాకులు, పసుపు, పసుపునీళ్లు..ఇవన్నీ ఆరోగ్యానికి దివ్యమైన ఔషధాలే. ఆయురారోగ్యాలను ప్రసాదించి చల్లంగ చూడమ్మా అంటూ భక్తిపూర్వకంగా బోనాలు సమర్పిస్తారు.

## తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం



(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ గొడవల వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ ఉంటుందని పేర్కొన్నారు. సానుకూల చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్తే రెండు తెలుగు రాష్ట్రాలకు మంచిదని హితవు పలికారు. రెండు తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కళ్లు అని చంద్రబాబు తెలిపారు. తెలుగు జాతి ఐకమత్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. తెలుగు జాతి ఉన్నంత వరకు టీడీపీ జెండా రెపరెప లాడుతుం దని పేర్కొన్నారు. తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తామని ప్రకటించారు. ఏపీలో టీడీపీ విజయానికి తెలంగాణ టీడీపీ శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని తెలిపారు. తెలంగాణ నుంచి లక్షలాది మంది ఏపీకి వచ్చి ఓటేశారని పేర్కొన్నారు. ఎన్నికల గెలుపులో హైదరాబాద్‌లో ఉన్న తెలుగువారు కీలకమని చెప్పారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఆల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో పేలిన బాయిలర్

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్యంపై సీఎంఓ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఘటనకు గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు కంపెనీ నుండి పరిహారం అందేలా చూడడంతో పాటు ప్రభుత్వం నుండి కూడా సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా బోదవాడలోని సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలడంతో దాదాపు 15 మంది కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వాసులుగా గుర్తించారు. క్షతగాత్రులను జగ్గయ్యపేట, విజయవాడ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బాయిలర్ పేలిన ఘటనలో క్షతగాత్రులను ఆల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహంతో కంపెనీ కార్యాలయంపై దాడి చేశారు. కార్యాలయంపై దాడి ఘటనలో గ్రామస్థులు అద్దాలను ధ్వంసం చేశారు. ఘటనా స్థలంలో విచారణ చేపట్టి పోలీసు వివరాలు నమోదు చేశారు.

## ఛార్‌ధామ్ యాత్ర నిలిపివేత

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించింది. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని డెహ్రాడూన్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బద్రీనాథ్ , కేదార్‌రాథ్ , యమునోత్రి మార్గాల్లో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని హెచ్చరికలు రావడంతో యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. ఛార్‌ధామ్ యాత్రికులు తమ ప్రయాణాలను మానుకోవాలని అధికారులు సూచించారు. ఇప్పటికే బద్రీనాథ్ హైవేను మూసేశారు. కొండచరియలు విరిగిపడడంతో మూసేశారు. చాలా చోట్ల రోడ్లకు గుంతలు ఏర్పడ్డాయి. జోషిమఠ్ లోని విష్ణుప్రయాగ్ దగ్గర అలకానంద ఉగ్రరూపాన్ని దాల్చింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

భారీవర్షాలపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు. ఉత్తరాఖండ్ లోని తొమ్మిది జిల్లాలకు వాతావరణశాఖ రెడ్‌అలర్ట్ జారీ చేసింది. గర్వాల్ ప్రాంతంలో రెండు రోజుల పాటు అతిభారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. రాంనగర్‌లో చాలా వంతెనలు ధ్వంసమయ్యాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి సూచించారు. వాతావరణం అనుకూలించిన తరువాతే ఛార్‌ధామ్ యాత్ర తిరిగి ప్రారంభమవుతుందని అధికారులు వెల్లడించారు. ప్రతి ఏటా లక్షలాదిమంది భక్తులు ఛార్‌ధామ్ యాత్రకు వస్తుంటారు. ఈసారి కూడా ఇప్పటికే చాలామంది దివ్యక్షేత్రాలను సందర్శించు కున్నారు.

## ఆత్మహత్యా యత్నం చేసిన ఎస్సై మృతి

(మొదటిపేజీ తరువాయి)

ఆత్మహత్యాయత్నం చేసిన ఎస్ఐ శ్రీరాములు శ్రీను హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. విధి నిర్వహణలో సహచర సిబ్బంది సహాయ నిరాకరణ, వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసినట్లు వాంగ్మూలంలో ఇచ్చారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీస్ శాఖ లోను తీవ్ర చర్చానియమైంది. ఈ నేపథ్యంలోనే అశ్వారావుపేట సీఐ జితేందర్ రెడ్డి ని బదిలీ చేస్తూ ఐజి కార్యాలయానికి అటాచ్ చేయగా కానిస్టేబుళ్లు శేఖర్, శివనాగరాజు, సన్యాసినాయుడు, సుభానిలను ఎస్పీ కార్యాలయానికి అటాచ్ అయ్యారు.ఎస్ ఐ భార్య శ్రీరాముల కృష్ణవేణి ఫిర్యాదు మేరకు సదరు సీఐ, కానిస్టేబుళ్లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదయింది. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుగుతుంది.ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన ఎస్ ఐ శ్రీరాముల శ్రీను ఆత్మహత్యాయత్నంలో కుల వేధింపులు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఆ కోణంలో విచారించి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 2014 బ్యాచ్ కి చెందిన ఎస్ఐ శ్రీరాములు శ్రీను అశ్వారావుపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా కొనసాగుతుండగా మృతి చెందారు. మృతుడు ఎస్ ఐ శ్రీరాముల శ్రీను స్వస్థలం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట్ కాగా ఇతనికి భార్య, ఏడేళ్ల వయసున్న కుమార్తె పదేళ్ల వయసున్న కుమారుడు ఉన్నారు. యువ ఎస్ ఐ మృతి పట్ల పలువురు అధికారులు పాత్రికేయులు రాజకీయ నాయకులు సంతాపం తెలియజేశారు.

## తెలంగాణకు ఎల్లో అలెర్ట్ జారీ



**హైదరాబాద్ జూలై 7 (నిఘా న్యూస్):** తెలంగాణలో ఆదివారం నుంచి ఈ నెల 12 వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలుపడుతాయని,బీ మిగతా జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వర్షాలుపడే సూచలున్నాయని పేర్కొంది. ఈ నెల 12 వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుపడే సూచనలు ఉన్నాయని వివరించింది. దాంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## నేటి నుంచి ఏపీలో ఉచిత ఇసుక



(మొదటిపేజీ తరువాయి)

కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రేపటి నుంచి ఉచిత ఇసుక అమ్మకం ప్రారంభం అవుతుందని 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక సిద్ధంగా ఉందన్నారు. మూడు నెలల్లో కోటి టన్నుల ఇసుకను అందించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 120 స్టాక్ మార్కెట్లలో ఇసుక అందిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం టన్ను 475కి ఆన్లైన్‌లో అమ్మిందని.. ఆ వెబ్ సైట్ పనిచేయక బ్లాక్ మార్కెట్‌లో ఇసుక దొరికే పరిస్థితి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను ఇస్తోందన్నారు. దీనిద్వారా నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఏపీలో ఉచిత ఇసుక విధానం అమలు కోసం ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఉన్న కాంట్రాక్టర్లు, జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా పక్కకు తప్పుకున్నట్లు సీఎస్ చెప్పారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 43 లక్షల టన్నుల ఇసుక నిల్వలు ఉన్నట్లు గనుల శాఖ అధికారులు తెలిపారు. సోమవారం నుంచి ఈ నిల్వలను ప్రజలకు అందిస్తారు. రాబోయే 3 నెలలకు 88 లక్షల టన్నుల ఇసుక అవసరం ఉందన్నారు. సంవత్సరానికి 3. 20 కోట్ల టన్నుల ఇసుకకు డిమాండ్ పెరిగుతుందని అంచనా వేశారు. ఆయా జిల్లాల్లోని ఇసుక రీచ్‌లలో ఎంత ఇసుక అందుబాటులో ఉందో కలెక్టర్లు సోమవారం నుంచి ప్రకటిస్తారు. ఆ ఇసుకను ఎవరి పర్యవేక్షణలో అందజేయాలో ఆయా జిల్లాల్లో కలెక్టర్లు జిల్లా స్థాయి ఇసుక కమిటీలు ఏర్పాటు చేసి సమావేశంలో నిర్ణయిస్తారు.

అయితే, సీనరేజ్ కింద టన్నుకు కేవలం 88 రూపాయలను ప్రభుత్వం తీసుకోనుంది. ఇప్పటి వరకు గుత్తేదారులు తవ్విన ఖర్చుల కింద టన్నుకు 30 రూపాయల చొప్పున వసూలు చేసే అవకాశం ఉంది. ఉభయగోదావరి, గుంటూరు జిల్లాల్లో బోట్స్‌మెన్ సొసైటీల ద్వారా తవ్వించిన ఇసుక టన్నుకు రూ.225 చొప్పున వసూల్ చేయనున్నారు. కాగా, రీచ్ నుంచి దూరంగా ఉన్న నిల్వ కేంద్రానికి ఇసుక తరలిస్తే రవాణా ఖర్చు కింద టన్నుకు కిలోమీటరుకు రూ.4. 90 చొప్పున అదనంగా వసూలు చేయబోతున్నారు. నిర్వహణ ఖర్చు కింద టన్నుకు 20 రూపాయలను తీసుకుంటారు. వీటన్నింటికీ కలిపి 18 శాతం జీఎస్టీ సైతం విధించనున్నారు. ఇవన్నీ కలిపి.. టన్ను ఇసుక ఎంత ధర అనేది కలెక్టర్లు నిర్ధారణ చేయనున్నారు.

## పుట్టింది బతకడానికి చావడానికి కాదు



(మొదటిపేజీ తరువాయి)

శ్రీమతితో పిల్లలతో మాట్లాడాను, జరిగిన సంఘటన చాలా బాధాకరం, ప్రాణం చాలా విలువైనది, మనం పుట్టింది బతకడానికి కానీ చావడానికి కాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రైతు ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించిన అనంతరం స్థానికంగా మీడియాతో మాట్లాడారు. ఎంత పెద్ద సమస్య ఉన్న ఎక్కడో ఒకచోట పరిష్కారం మార్గం వెతుకొని బతకడానికి ప్రయత్నం చేయాలి తప్ప ఎవరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. రైతును ఆత్మహత్యకు పురిగొల్పి దానికి దారి తీసిన పరిస్థితులు కల్పించిన వ్యక్తులు ఎవరైనా సరే, ఎంత పెద్ద వారైనా సరే నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులైన వారి పైన చట్టపరంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించానని తెలిపారు. ఇక్కడ అందరూ మా వాళ్లే అందరూ నా వాళ్లే జరిగిన పొరపాటుకు ఎవరూ కారణమైన సరే ఎవరిని ఉపేక్షించేది లేదు, ఎవరిని వదిలిపెట్టేది లేదు అన్నారు. బాధిత కుటుంబానికి తప్పనిసరిగా న్యాయం జరిగేటట్టుగా ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా రైతు ప్రభాకర్ భూమికి సంబంధించిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం అన్నారు. చేపల సొసైటీ, ఇరిగేషన్, రెవెన్యూ వారితో మాట్లాడి సమస్య ఏంటో తెలుసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ను ఆదేశించాను అన్నారు. పిల్లలు చదువుకోవడానికి అవసరమైన సహాయ సహకారాలు పూర్తిగా ఏర్పాటు చేస్తానని, పిల్లలు బాగా చదువుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వారు చదువుకున్నంత కాలం చదివిస్తాను ఇందులో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఇతరత్రా సమస్యలకు సంబంధించి కుటుంబ సభ్యులు రాసి ఇచ్చారు వాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాం ఎలాంటి ఇబ్బంది లేదు అన్నారు. ఇక్కడ అందరూ మావాళ్లే ఇటువంటి కేసుల్లో అసలు పార్టీలకు సంబంధమే లేదు స్థానం లేదు ఇది మానవత్వంతో అందరూ చూడాల్సిన సంఘటన.. ఏ పార్టీ వారైనా మనిషే.. మనిషి ప్రాణం విలువైనది అని పేర్కొన్నారు. ఈ సంఘటనలో ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు.

## జగన్నాథుని రథయాత్రకు హాజరైన రాష్ట్రపతి

(మొదటిపేజీ తరువాయి)

జనసంద్రంగా మారింది. జగన్నాథ, బలభద్ర, సుభద్రలు శ్రీక్షేత్రంలోని రత్నసింహాసనం వీడి యాత్రగా పెంచిన తల్లి గుండిచాదేవి మందిరానికి చేరుకోనున్నారు. గర్భగుడిలోని దివ్య(దారు) విగ్రహాలు భక్త జనఘోష మధ్య రథాలపై మూడు కిలోమీటర్లు ప్రయాణించి అమ్మ సన్నిధికి చేరుకుంటాయి. ఈసారి రథయాత్రకు ప్రత్యేకత ఉంది. 1971 తర్వాత ఒకేరోజు జగన్నాథుని నవయవ్వన దర్శనం, నేత్రోత్సవం, రథయాత్ర నిర్వహిస్తున్నారు. మూడు వేడుకలు ఈరోజే ఉండడంతో జగన్నాథుని నందిఘోష్, బలభద్రుని తాళధ్వజ, సుభద్ర దర్పదళన్ రథాలు ఆదివారం సాయంత్రానికి అమ్మ ఆలయానికి చేరుకొనే పరిస్థితి లేదు. స్వామిసేవలు పూర్తయ్యే వరకు రథాలను మార్గమధ్యలో నిలిపివేస్తారు. మళ్లీ సోమవారం భక్తులు రథాలను లాగుతారు.

పూరీ రథయాత్రకు గతంలో రాష్ట్రపతులెవరూ రాలేదు. తొలిసారి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. గవర్నర్ రఘుబర్ దాస్‌తో కలిసి రాష్ట్రపతి.. సుభద్రమ్మ రథం లాగారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి, కేంద్రమంత్రులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. రెండురోజుల రథయాత్రలో 15 లక్షల మంది భక్తులు పాల్గొంటారని అంచనా. దీన్ని దృష్టిలో ఉంచుకొని పూరీ పట్టణానికి మూడంచెల భద్రత కల్పించారు.



### కిక్కిరిసిన పూరీ వీధులు

ఒడిశాతో పాటు దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు జగన్నాథుని తరలివచ్చారు. దీంతో పూరీ కిక్కిరిసిపోయింది. జై జగన్నాథ్, హరిబోల్ నామస్మరణతో అక్కడి వీధులన్నీ మార్మోగుతున్నాయి. రథయాత్ర సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము 4 గంటలకు రత్న సింహాసనంపై చతుర్ధామూర్తులు కొలువు దీరారు. అనంతరం జగన్నాథుని నవయవ్వన రూపాలంకరణ జరిగింది. మంగళహారతి, మైలం, అబకాశ, తిలకధారణ, గోపాలవల్లభ సేవల తర్వాత 10 గంటలకు నేత్రోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ రథాలపై చెరాపహరా (చీపురుతో రథాల ముందు ఊడ్చడం) చేశారు. సాయంత్రం 4 గంటలకు రథాలకు సారథులు, అశ్వాలు అమర్చి తాళ్లు కట్టారు. అనంతరం తొలుత బలభద్రుని తాళధ్వజ రథం లాగడంతో లాంఛనంగా రథయాత్ర ప్రారంభమైంది.

# మీరు చేస్తే సంసారం.. మేము చేస్తే వ్యభిచారమా..!

**నిరంజన్ రెడ్డి లేఖ రాయాల్సింది రాహల్ గాంధీకి కాదు**

**బీజేపీతో అంట కాగి రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కినప్పుడు కేసీఆర్‌కు లేఖ రాసి ఉండాల్సింది**

**అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడు**

**సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జూపల్లి**

హైదరాబాద్ జూలై 7 (నిఘా న్యూస్): పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇవాళ ఆయన సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ల స్ఫూర్తిని కేసీఆర్ తుంగలో తొక్కారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడని, అన్ని వ్యవస్థలను భ్రష్టుపట్టించాడన్నారు. తెలంగాణ వస్తే చాలు-మరే పదవి వద్దన్నాడని, జాతీయ పార్టీగా బీఆర్ఎస్ ను విస్తరించి ప్రధాని కావాలని కలలు కన్నాడన్నారు. సార్.. కారు.. పదహారు అన్నావు పార్లమెంటు ఎన్నికల్లో ఉన్న సీట్లు పోయాయి. డిపాజిట్లు కూడా రాలేదన్నారు మంత్రి జూపల్లి. పూర్తి మెజార్టీ ఉండి కూడా ఇతర పార్టీ ఎమ్మెల్యేలను కేసీఆర్ ఆనాడు తన పార్టీలో చేర్చుకున్నాడని, విలువలు ఉండి ఉంటే ఆనాడు, ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీ లో చేర్చుకుని విలీనం చేసే వాడు కాదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామని బీఆర్ఎస్ నాయకులు పదే పదే మాట్లాడారని, అధికారంలో ఉన్నపుడు బీజేపీ పార్టీతో అంటకాగారన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు.



అంతేకాకుండా 'బీజేపీ తో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేశారు. ప్రజా తీర్పును అపహాస్యం చేసిన బీఆర్ఎస్ పార్టీ ని ఆ ఎమ్మెల్యేలు వీడుతున్నారు. సుస్థిర ప్రభుత్వం కోసమే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ప్రభుత్వాన్ని కూలుస్తామంటే చూస్తూ ఊరుకోవాలా, ప్రజా ప్రభుత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని వదులుకున్నారు. వారిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి లేదు. నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. నిరంజన్ రెడ్డి లేఖ రాయాల్సింది రాహుల్ గాంధీకి కాదు, బీజేపీ తో కుమ్మకు అయినప్పుడు, రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలోకి తొక్కినప్పుడు. కేసీఆర్ కు లేఖ రాసి ఉండాల్సింది. కేసీఆర్, నిరంజన్ రెడ్డి లాంటి వారి వారు చేసిన నిర్వాకాల వల్లే ప్రజలు వారిని తిరస్కరించారు. గతంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉండే ఇప్పుడు ఎట్లా ఉందో ప్రజలకు తెలుసు. రాష్ట్రాన్ని మాత్రం అప్పుల కుప్పగా మార్చారు. నీ అవినీతి, అక్రమాలు, కబ్జాల గురించి ప్రజలకు తెలుసు. అందుకే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను ఓడించారు. ఇకనైనా తప్పుడు పిచ్చి మాటలు, తప్పుడు ఆరోపణలు మానుకోవాలి. శంకర్, షాద్ నగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది, మీరు చేస్తే సంసారం,అదే మేము చేస్తే వ్యభిచారమా, ఇచ్చిన తెలంగాణను ఆగమాగం చేశారు. బీర్ఎస్ పార్టీకి మనుగడ లేదని కార్యకర్తల భావిస్తున్నారు. అందుకే. వారి అభీష్టం మేరకే ఆ పార్టీనీ వీడి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

విభజన సమస్యల పరిష్కారానికే ఇరు రాష్ట్రాల సీఎంలు సమావేశమయ్యారు.అని మంత్రి జూపల్లి వ్యాఖ్యానించారు.

# అమ్మవారికి పూజలు చేసిన మంత్రులు

హైదరాబాద్ జూలై 7 (నిఘా న్యూస్): గోల్కొండ కనకాల కట్ట మైసమ్మ దేవాలయంలో తెలంగాణ కుమ్మర్ల తొలి బోనాల జాతర జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రులు కొండా సురేఖ, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి హాజరయ్యారు.

ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఘటాలు సమర్పించుకున్నారు మంత్రులు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఆషాఢ మాస బోనాల దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తొలి కుమ్మర్ల బోనం ఈరోజు కట్ట మైసమ్మ అమ్మవారికి సమర్పిస్తున్నారన్నారు. బోనాల పండుగ హైదరాబాద్ జంట నగరాల సంస్కృతి , సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని, గతంలో బోనం మట్టి కుండలోనే తీసేవారన్నారు. ఇప్పుడు కూడా బోనం ప్రకృతి పర్యావరణమే కాకుండా అమ్మవారికి ఇష్టమైన మట్టి



కుండలోనే చేయాలన్నారు. అలా సమర్పిస్తే మరింత పుణ్యం ఉంటుంది.. ఇతర పాత్రలలో చేసిన కంటే మట్టి కుండలో చేస్తే ఆశీర్వచనం ఉంటుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. హైదరాబాద్ బోనాలలో పాల్గొనే అందరూ మట్టి కుండలోనే బోనం వాడాలని హైదరాబాద్ ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. దేవాదాయ , పర్యావరణ శాఖ మంత్రి గారు ఈ బోనాలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు జరగాలన్నారు. కుమ్మర్లు గ్రామీణ ప్రాంతాల్లో ఆహార ధాన్యాలు వండుకునే వస్తువుల నుండి అన్ని రకాల వస్తువులు తయారు చేస్తుంటారని, కాలం మారుతోంది మళ్ళీ కుల వృత్తి బతకాలంటే ఆ కుల వృత్తులు తయారు చేసే వస్తువులు అందరూ వాడాలన్నారు. కుల వృత్తి బతకాలంటే అమ్మవారి ఆశీర్వాదం పొందాలన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.



బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్ లోనీ యాదయ్య నగర్,ఇంద్రనగర్,శ్రీనివాస్ నగర్ కాలనీలలో సిసి రోడ్డు పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన కార్పొరేషన్ మేయర్ లత గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రశేఖర్, టింకు రెడ్డి,నాయకులు వినయ్ రెడ్డి,కుమార్ యాదవ్,నరేష్,కాలనీల అధ్యక్షులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

*-రాజేంద్రనగర్, జులై 7 (నిఘా న్యూస్):*

## మేడ్చల్ లో నేషనల్ మార్ట్ ప్రారంభం




**హైదరాబాద్, జూలై 7 (నిఘా న్యూస్):** వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఇండియా కా హైపర్ మార్ట్ వారి 'నేషనల్ మార్ట్' నూతన స్టోర్ ను మేడ్చల్ లో ప్రారంభించినట్లు నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యశ్ అగర్వాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నాణ్యత, సరసమైన ధరలతో కూడిన నేషనల్ మార్ట్ ను నగర వాసులు వినియోగించు కోవాలన్నారు. పురుషులు, మహిళలు, పిల్లల కోసం సరసమైన ధరలో విస్తృత శ్రేణి దుస్తులను నిత్యావసర సరుకులు, గృహావసరాలతో పాటు వివిధ రకాల ఉత్పత్తులను ఒకే చోట అందించడమే కాకుండా డిస్కౌంట్లు ఇస్తామన్న నిబద్ధతతో ప్రతి ఒక్కరికీ ఖర్చును తగ్గించేదిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల శ్రమదానం



**ఉప్పల్, జులై 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ చౌరస్తాలో రోడ్డుపై గుంతలు పడి వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ కు అంతరాయాలు ఏర్పడుతున్నాయి. సంబంధిత ఆర్ అండ్ బి విభాగం, ఉప్పల్ మున్సిపల్ అధికారులు పట్టించు కోకపోవడంతో చేసేది లేక ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు శ్రమదానం చేసి గుంతలను పూడ్చారు. ట్రాఫిక్ పోలీసులు శ్రమదానం చేసే గుంతలు పూడ్చడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. సమయస్ఫూర్తితో గుంతలు కూర్చున్న కానిస్టేబుల్ లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. రోడ్డుపై పడ్డ గుంతలు పూడ్చడం తమ బాధ్యత కాకున్నా ప్రజల సంక్షేమం కోసం పోలీసులు తమవంతు సామాజిక బాధ్యతలను నిర్వర్తించడం అభినందనీయమని ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ చౌరస్తా నుండి నల్లచెరువు వరకు ప్రధాన రహదారిపై పైన గుంతలను ఆర్ అండ్ బి అధికారులు గానీ ఉప్పల్ మున్సిపల్ అధికారులు కానీ పూడ్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వర్షాకాలం ఇబ్బందులను పరిష్కరించండి

### మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్



**నాచారం, జూలై 7 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ మర్రిగూడ ప్రాంతాల ప్రజలు వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు మల్లాపూర్ 5 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ సూచించారు. ఆదివారం ఆయన మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. గత సంవత్సరం వర్షాకాలంలో వరద నీటి వల్ల ఆయా ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడ్డారని అధికారులకు సూచించారు. ఆయా కాలనీలలో వరద నీరు సక్రమంగా వెళ్లేందుకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. మర్రిగూడ, అశోక్ నగర్ తదితర ప్రాంతాల్లో పేద మధ్యతరగతి కుటుంబాలు అధికంగా జీవిస్తారని వారు ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్పందించిన మున్సిపల్ ఏఈ స్పందిస్తూ వరద నీటి కాలువలను వరద నీరు పోయేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్, మర్రిగూడ స్థానిక ప్రజలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడ్చల్ అభివృద్ధికి కృషి

### కమ్యూనిటి హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ వెంకట్ రెడ్డి



**పీర్జాదిగూడ, జూలై 7 (నిఘా న్యూస్):** మౌలిక సదుపాయల కల్పన, అభివృద్ధిలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు పీర్జాదిగూడ ఆదర్శంగా నిలిచిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ యందు నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ వెంకట్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు దిక్సూచిగా నిలించిందన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంట్,ఫ్లై ఓవర్లు, ఐటి, ఫార్మ, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది. మిషన్ భగీరథ ద్వారా రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రతి గడపకు మంచి నీరు అందించిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, అలవాల దేవేందర్ గౌడ్, జావీద్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు బాలరాజు, వెంకన్న,శ్రీనివాస్, కిరణ్, మల్లం వెంకటేష్ గౌడ్,సాయి నగర్ అస్సోసియేషన్ అధ్యక్షుడు బింగి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫాతిమాపూర్ చర్చిలో ఎమ్మెల్సీ పూజలు

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని సన్మానించిన చర్చి పెద్దలు



**షాద్ నగర్/కొత్తూరు, జూలై 7(నిఘా న్యూస్):** క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని ఫాతిమాపూర్ చర్చిలో ఫాదర్ సైమన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన గెలుపు కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ ఎంపీటీసీ జగన్మోహన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ అశోక్,మాజీ సర్పంచులు సత్తయ్య, రమేష్,అశోక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కళ్యాణ్ నరసింహారెడ్డి,దామోదర్ రెడ్డి,బ్యాగరి రాజు దేశాల భీమయ్య సిటికేబుల్ వెంకటేష్ బాలయ్య,మాజీ వార్డ్ సభ్యుడు అల్విన్ రెడ్డి,సైమన్ రెడ్డి,దిలీప్ రెడ్డి లౌర్ధ్ రెడ్డి,మర్రెడ్డి సుధాకర్ రెడ్డి,యాగారెడ్డి,బాల్ శివ రెడ్డి, సంసన్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి, కె.లౌర్ధ్ రెడ్డి,జోసఫ్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్ డిమాండ్



**వనపర్తి, జులై 7 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జే.నరేష్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ వనపర్తి పట్టణ కమిటీ సమావేశం ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని, మన ఊరు-మనబడి పేరుతో పనులు నత్త నడకగా సాగుతున్నాయని ఆరోపించారు.విద్యార్థులకు అందించాల్సిన రెండు జతల యూనిఫాంలకు గాను ఒక జత యూనిఫామ్ మాత్రమే అందజేశారని, తక్షణమే మరో జత యూనిఫామ్ విద్యార్థులకు అందజేయాలని డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదని, కొంతమంది విద్యార్థులకు గత సంవత్సరం పాఠ్యపుస్తకాలను అందజేశారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక చదువు కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రూ.6500 కోట్లు విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై చిత్తశుద్ధితో తక్షణమే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అమలు చేయడం లేదని, ప్రైవేటు విద్యాసంస్థల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటే విద్య హక్కు చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపాలని కోరారు. ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను ఆర్టీవో అధికారులు తనిఖీలు చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ కన్వీనర్ వంశీ, టౌన్ నాయకులు అరవింద్, చరణ్, గణేష్, సురేందర్, బన్ని, జస్వంత్, వి.చరణ్, భాను ప్రకష్, నాని తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీలో కోట్లలో అవినీతి

- సిబిఐ విచారణ జరిపించాలి
- దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి
- సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి




కరీంనగర్, జూలై 7 (నిఘా న్యూస్): కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన కోట్ల రూపాయల అవినీతిపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ సిబిఐ విచారణ జరిపితే నగరంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి పూర్తిగా బయటికి వస్తుందని వారు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజులు మాట్లాడుతూ దాదాపు స్మార్ట్ సిటీ కింద 1000 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని ఇందులో 700 కోట్లకు పైగా ఖర్చు చేశారని 250 కోట్ల పనులు పెండింగ్ లో ఉన్నాయని ఈ పనుల్లో పూర్తిగా అవినీతి అక్రమాలే అధికారులు ప్రజాప్రతినిధులు ఒక్కటై కోట్ల రూపాయల ప్రజాధనాని కొల్లగొట్టారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ సిటీ నిధులను గతంలో ఉన్న 50 డివిజన్లకే వాడాలని చట్టం చెబుతున్న చట్టాన్ని కూడా ధిక్కరించి అధికారులు ప్రజాప్రతినిధులు ఇష్టం వచ్చిన దగ్గర నిధులు కేటాయిస్తూ అక్రో షం వ్యక్తం చేశారు. కరీంనగర్ నగరానికి సంబంధించిన నిధులను బొమ్మకల్ జంక్షన్ సుందరీ కరణకు ఎలా ఉపయోగిస్తారు అని వారు ప్రశ్నించారు. గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న ప్రాంతాలను కూడా జంక్షన్ల పేరిట కోట్ల రూపాయలు ఉపయోగించడం చూస్తుంటే అవినీతికి అద్దం పడుతున్నట్లు అర్థమవుతుందన్నారు. మెస్సర్స్ మాధవ కన్స్ట్రక్షన్ కె ఎస్ సి సి ఎల్ సంస్థ రెండు కోట్ల వరకే టెండర్లు పిలవాలని నిబంధన ఉన్న అంతకుమించి ఎక్కువ టెండర్ పిలవాలంటే ప్రిన్సిపల్ కార్యదర్శి అనుమతి తప్పనిసరి అవసరం అని తెలిసి నిబంధనలు కూడా మార్చేసే కుట్రలు అధికారులు ప్రజా ప్రతినిధులు పన్నారంటే ఎంత దోపిడీ జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవినీతిపై బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులే విమర్శించడం విచిత్రంగా ఉందన్నారు. స్మార్ట్ సిటీ పనులపై కాంగ్రెస్ నాయకులు ఆరోపణ చేస్తున్నారు, కానీ వారి చేతిలో ప్రభుత్వం ఉన్నది వారు ఎందుకు విచారణ చేపట్టడం లేదని అన్నారు. స్మార్ట్ సిటీ పనుల అవినీతిపై రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ దేశంలోని అధికార బిజెపి రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ పార్టీలు విమర్శలు చేయడం తప్ప వారి చేతుల్లో ఉన్న సిబిఐ,సిఐడి, విజిలెన్స్ ఏ శాఖ నుండి కూడా విచారణకు ఆదేశించుటకు ఎందుకు ప్రయత్నం చేయడం లేదని వారు విమర్శించారు. అధికార ప్రతిపక్ష పార్టీలు తోడు దొంగల్లా వ్యవహరిస్తున్నారే తప్ప సమస్యపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించడం లేదని చాలా ప్రాంతాల్లో సంవత్సరాల తరబడి పనులు మధ్యలోనే నిలిపి వేశారని చాలా కాలనీల ప్రజలు రోడ్లు నిలిపి వేయడం వల్ల ఇబ్బందుల పాలవుతున్నారని కనీసం ఏ ఒక్క ప్రజాప్రతినిది పట్టించుకోకుండా ఉండడం సిగ్గుచేటు అన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ నేతలు విచారణ జరిపించేందుకు కృషి చేయాలని లేకుంటే మూడు పార్టీల వారిని దోషులుగా ప్రజలు చూస్తారని తెలిపారు. లక్షల రూపాయలతో అయ్యే జంక్షలను కోట్ల రూపాయల టెండర్లు పిలిచి భారీ అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థలో జరిగిన అవినీతి గోల్ మాల్ పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను వెంటనే శిక్షించాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు హెచ్చరించారు.

## అమ్మవారికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తొలి బోనం



**రాజేంద్రనగర్, జులై 7 (నిఘా న్యూస్):** కుమ్మర్ల బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గోల్కొండ జగదాంబిక అమ్మవారికి మొదటి బోనం సమర్పించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. మొదటగా గోల్కొండ జగదాంబికా అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, ఆయుఆరోగ్యాలతో పాటు అష్టఐశ్వర్యాలు కలిగించాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు.

## సమిష్టి కృషితోనే దోమల నివారణ సాధ్యం

### జోనల్ కమిషనర్ జడ్పీ హేమంత్




**ఉప్పల్, జులై 7 (నిఘా న్యూస్):** దోమల నివారణకు అందరూ బాధ్యతగా భావించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి పేర్కొన్నారు. ఇంట్లోను, ఇంటి ఆవరణంతో పాటు కాలనీలలో ఎక్కడ కూడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. నీటి నిల్వలనే దోమలు ఆవాసాలుగా చేసుకొని జనాలకు నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. దోమ కాటుతో మలేరియా, చికెన్ గున్యా, డెంగీ, తదితర రోగాలు వస్తాయన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పిలుపు ఇచ్చారు.ఉప్పల్ గాంధీ నగర్ లో ఆదివారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో దోమల నివారణపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ హేమంత్ కేశవ్ పాటిల్ కార్పొరేటర్ రజితా రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీ ఆంజనేయులు సీనియర్ ఎంటామాలజిస్ట్ రజనీ అసిస్టెంట్ ఎంటామాలజిస్ట్ నరేష్ రెడ్డి, బాకారం లక్ష్మణ్, సుక్క జీవన్ తోకటరాజు సిల్వర్ ప్రేమ్ కుమార్ బాకారం అరుణ్ సిల్వర్ నరసింహ. సుక్క లక్ష్మణ్. బండారి మద్దూరి కుమార్.ఎర్ర లక్ష్మణ్. బండారి ఎల్లం, ఎర్ర రామదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

### ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింహ



**షాద్ నగర్, జూలై 7 (నిఘా న్యూస్):** షాద్ నగర్ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ఆవరణలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహా ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాట యోధుడని, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహా రవికుమార్ ఎమ్మార్పీఎస్ షాద్ నగర్ ఇన్చార్జ్ ఆనంద్ బాలరాజు మహేందర్ నాగభూషన్ సురేష్ జంగయ్య లక్ష్మయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భవన్ కు సిరిసిల్ల టీడీపి నేతలు



**వేములవాడ, జులై 7 (నిఘా న్యూస్):** హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో జరిగే తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తరలివెళ్లారు. తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశానికి తరలి వెళ్ళిన వారిలో టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి,ఆరే మల్లేశం,బైరగొని ప్రవీణ్ గౌడ్,తుమ్మనపెల్లి సత్యం తదితరులు ఉన్నారు.

## నాచారంలో జోనల్ కమిషనర్ పర్యటన



**నాచారం, జూలై 7 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ కి కొత్తగా ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన హేమంత్ కేశవ్ పాటిల్ నాచారంలో పర్యటించారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి మాట్లాడుతూ నాచారం డివిజన్లో సుమారు ఏడు నెలల నుంచి ఎలాంటి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు జరగలేదని నాచారంలోని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే రాఘవేంద్ర నగర్ లో వర్షాలు వచ్చినప్పుడు కాలనీలలో నీళ్లు నిలుస్తున్న సమస్య పరిష్కరించడానికి చేపట్టిన పైప్లైన్ పనులు సక్రమంగా చేయలేదని దానికి సంబంధించి సమస్య పరిష్కరించేందుకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి నాచారం ఏఈ లింగారావు, గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్, మేకల ముత్యంరెడ్డి విఠల్ యాదవ్, భూపాల్ రెడ్డి, సంజన్న, కట్ట బుచ్చన్న గౌడ్ చంద్రశేఖర్ శ్రీధర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పండగలను జరుపుకోవాలి

### మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి



**నారాయణపేట, జూలై 7 (నిఘా న్యూస్):** మొహరం ఉత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. అదివారం మక్తల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ భాగ్య లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మొహరం పండుగ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజలంతా కుల మతాల కతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు. పీర్ల చావడీల వద్ద నిర్వాహకులతో పాటు వాలంటీర్లనునియమించాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్తో పాటు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన వనపర్తి నేతలు

### ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం సమావేశానికి హాజరు




**వనపర్తి, జులై 7 (నిఘా న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కళ్ళ లాంటివని, తెలుగుజాతి ఐకమత్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్షా అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా నుండి టీడీపీ నేతలు హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడును ఇక్కడి నేతలు కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ జెండా రెపరెపలాడుతుందని, తెలంగాణలో టీడీపీ బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఏపీలో టీడీపీ విజయానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని చంద్రబాబు చెప్పారు. ఎపి ఎన్నికల్లో టిడిపి గెలుపులో హైదరాబాదులో ఉన్న తెలుగు వారు కీలకమని, వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాగర్ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు బి.రాములు, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, కొల్లాపూర్ తాలూకా ఇన్చార్జ్ సుధాకర్ నాయుడు, ఆవుల శ్రీనివాసులు, కొత్త గొల్ల శంకర్, గంధం కృష్ణయ్య, కాగితాల లచ్చన్న, అప్పాయిపల్లి బాలయ్య, ఆవుల నాగన్న, దేశీ నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ ఎంపీ, బీజేపీ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను హైద్రాబాద్ లోని ఆమె నివాసంలో కలిసి శాలువాతో సత్కరించిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి.**

*–బాలాపూర్, జూలై 7 (నిఘా న్యూస్):*

# కేర్చిపల్లి-సుంకిశాల రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

**వలిగొండ, జూలై 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేర్చిపల్లి-సుంకిషాల గ్రామాల మధ్యన అధ్వానంగా మారి రైతాంగానికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న మెటల్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి లు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలో సిపిఎం పోరుబాటలో భాగంగా సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా కేర్చిపల్లి-సుంకిశాల గ్రామాల మధ్యన రైతులు తమ పొలాల వద్దకు వెళ్లే మెటల్ రోడ్డు పూర్తిగా గుంతలమయమై రోడ్డుపై ప్రయాణం చేసే రైతులను ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతుందని అన్నారు. గత 20 సంవత్సరాల క్రితమేసిన రోడ్డును గత ప్రభుత్వం అధికారులు, ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో పూర్తిగా గుంతలమయమై అనేకమంది రైతులు వర్షాకాలంలో ఆ గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారని వెంటనే మండల జిల్లా స్థాయి అధికారులు,స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి మెటల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో ఇండ్ల మధ్యన ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి రోడ్డు పక్కన వేయాలని విద్యుత్ లైన్లు లేని వీర్లగడ్డలోని చివరి ప్రాంతంలో నూతన విద్యుత్ స్తంభాలు వేసి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని కోరారు గ్రామంలో 15 కుటుంబాలకు ఇండ్లు లేక గుడిసెలు, చిన్నచిన్న రేకుల ఇళ్లలో నివసిస్తూ కాలం గడుపుతున్నారని గ్రామంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లను మంజూరు చేయాలని వీర్ల గడ్డ నుండి అటు వెలువర్తి



ఇటు కేర్చిపల్లి గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డుకు లింకుగా ఉన్న 1000 మీటర్ల మేరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్కురి ముత్యాలు, సిపిఎం శాఖ కార్యదర్శి దయ్యాల సత్య రాములు నాయకులు లోడే మల్లయ్య కందకట్ల సాయిరెడ్డి దయ్యాల మల్లేశం గ్రామానికి చెందిన రైతులు దయ్యాల ఐలయ్య,ఐలయ్య ఉంగరాల శ్రీను,బండారు జంగయ్య,ఏనుగు బానురెడ్డి, బండారు యాదమ్మ, శ్యామల లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి






### రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

**వనపర్తి, జులై 7 (నిఘా న్యూస్):** పండించిన పంటలకు కనీస మద్దతు ధర, గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంటులో అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ కోరారు. ఆదివారం తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నాగవరం రైతు వేదికలో రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో అనేక రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందని, వ్యవసాయాన్ని సంక్షోభంలో పెట్టేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఢిల్లీలో రైతన్నల ఉద్యమం జరిగిందని చెప్పారు. రైతులు చేసిన పోరాటానికి మోడీ దిగివచ్చి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఢిల్లీ పోరాటంలో ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం అమలు చేయాలని, ఆ పోరాటంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. పోరాటంలో చనిపోయిన రైతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతులకు రుణ విమోచనం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. రైతులపై కారు నడిపి వారి మృతికి కారుకుడైన కేంద్ర మంత్రి కొడుకుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. రైతులతో పాటు కౌలు రైతులను కూడా రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ధరణి భూసమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి. జబ్బార్, జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి, జిల్లా కోశాధికారి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ పాషా, ఎం. కృష్ణయ్య, జిల్లా సహాయ కార్యదర్శిలు దేవేందర్, భాస్కర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**బనగానపల్లె, జులై 7 (నిఘా న్యూస్):** మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈదుముడి గ్రామం లో 20 మంది సభ్యులతో ఏర్పడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమం 30 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా, మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని సందర్భంగా కొలిమిగుండ్ల దండోరా కమ్యూనిటీ హాల్ అవరణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరగమాన్ నాగేశ్వరరావు మాదిగ ఆధ్వర్యంలో జెండా పండుగ జరుపుకున్నారు. జిల్లా నాయకులు గూటం మారెన్న మాదిగ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఎమ్మార్పీఎస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి చిన్న పక్కీర మాదిగ కేక్ కటింగ్ చేసి కార్యకర్తల కు పంచటం జరిగింది. ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని, సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా నాగేశ్వరరావు పేర్కొన్నారు. అనంతరం కార్యకర్తలు అభిమానులు స్వీట్లు పంచుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోపాల్ దస్తగిరి మాదిగ, జినుగు ఆదినారాయణ, రామ చంద్రుడు, గూటం అంజి ,బాల ఓబులేసు, ఇరగమాను సురేష్, శీను ,సుబ్బరాయుడు, నాగన్న ఎమ్మెస్ఎఫ్ నాయకులు నరేష్,సూర్య, సుభాష్, శిరీష. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం



**ఖమ్మం/మంచుకొండ, జూలై 7 (నిఘా న్యూస్):** ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని రఘునాదపాలెం మండలం మంచుకొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రఘునాదపాలెం మండల అధ్యక్షులు మంద గోపాల్ రావు మాదిగ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 1994 జులై 7న ఎమ్మార్పీ ఎస్ ఆవిర్భావం జరిగిందన్నారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎస్సీ వర్గీకరణతో పాటు భారతదేశంలోని ప్రజా సమస్యలపై దళితులపై జరుగుతున్న దాడులు హింసలు, అంటరాని తనం అసమానతలు రూపు మాపడానికి ఎస్సీ వర్గీకరణ కోసం దళితులకు ప్రభుత్వం ఇచ్చిన హామిల అమలు కోసం నిరంతరం ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ప్రతి మాదిగ పల్లెలో 30 సంవత్సరాల ఆవిర్భావా దినోత్సవ కార్యక్ర మాన్ని అన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించు కుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సలహాదారులు సీనియర్ నాయకులు మంద విజయ్ మాదిగ మంద వెంకన్న మాదిగ మంచుకొండ గ్రామ అధ్యక్షులు మంద ప్రభాకర్ మాదిగ, ఉపాధ్యక్షులు అన్నెపోగు నరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మాగంటి రాము మాదిగ, కార్యదర్శి అరెంపుల మహేష్ మాదిగ, సహాయ కార్యదర్శి పెనుగూరి ప్రకాష్ రావు మాదిగ, సహాయ కార్యదర్శి మాగంటి సురేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి నారపాటి రామారావు మాదిగ, కోశాధికారి కోటా నాగేశ్వరరావు మాదిగ, ఎంఎస్పీ గ్రామ కమిటీ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులు పెనుగూరి నాగేశ్వరరావు మాదిగ, కార్యదర్శి పెనుగూరి ఏసోబు (సురేష్) మాదిగ, ప్రధాన కార్యదర్శి మిట్టగణపల సుధాకర్ మాదిగ, కార్యదర్శి కారుమంచి రాజేష్ మాదిగ, సహాయ కార్యదర్శి పెనుగూరి నాగరాజు మాదిగ, కోశాధికారి నల్లగట్ల రమేష్ మాదిగ మరియు కమిటీ సభ్యులు మంద రాకేష్ మాదిగ, మంద శేషయ్య మాదిగ, మాగంటి వెంకన్న మాదిగ, కారుమంచి జయరాజు మాదిగ, పెనుగూరి నవీన్ మాదిగ, గుండెటి సురేష్ మాదిగ, కారుమంచి సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కోరుట్ల, జులై 7 (నిఘా న్యూస్):** పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.ఆదివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో 1973-75 ఇంటర్మీడియట్ బ్యాచ్ కు చెందిన అప్పటి పూర్వపు విద్యార్థులు ప్రస్తుతం వివిధ ఉద్యోగాలు చేసి రిటైర్డ్ అయిన వారు ఒకచోటకు చేరుకొని ఆత్మీయ కలయిక చేసుకున్నారు. 50 సంవత్సరాల క్రితం ఇంటర్మీడియట్ చదువుకున్న అప్పటి విద్యార్థులు,ప్రస్తుత సీనియర్ సిటిజన్స్ గా మారారు. అయినా వారు ఒకరికొకరు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సరదాగా గడిపారు.విద్యార్థి దశలో చేసిన చిలిపి పనులు గుర్తుకు తెచ్చుకుంటూ ఆనందం పొందారు.మృతి చెందిన పలువురికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి నారాయణరెడ్డి,బర్ల సాయన్న,ఉయ్యాల నరసయ్య, శ్యాముల్ నాయక్, పుప్పాల ప్రభాకర్,వన తడుపుల మురళి,విశ్వనాథం,అశోక్,మేడికిషన్,కృష్ణమూర్తి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య



**ఉప్పల్, జులై 7 (నిఘా న్యూస్):** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య పాల్పడిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం రామంతాపూర్ న్యూగోఖలే నగర్ లో రాజస్థాన్ కు చెందిన రవికుమార్ జోషి (40) నగరానికి వలస వచ్చి నాగోల్ లోని కియా షోరూంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తున్నాడు. శనివారం రాత్రి షోరూం నుండి తిరిగి వచ్చి భోజనం పెట్టమని అడిగి బెడ్ రూమ్ లోకి వెళ్ళాడు. ఎంత పిలిచినా సమాధానం రాకపోవడంతో పక్కనుండి కిటికీలోంచి చూడగా సున్నితో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించి వెంటనే తలుపులు పగులగొట్టి ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా మరణించారని డాక్టర్లు ధృవీకరించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు తెలిపారు. అతడికి భార్య నిషా జోషితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 65 దాటిన అంగన్వాడీలకు నోటీసులు




**మలక్ పేట్, జులై 7 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు 65 ఏళ్లు దాటిన అంగన్వాడి టీచర్లు 15 మందికి నోటీసులు ఇచ్చి వారిని విధుల నుంచి తొలగించామని మలక్ పేట్ ఐసిడీఎస్ ప్రాజెక్ట్ అధికారి జోష్న రెడ్డి తెలిపారు. ఆదివారం మలక్ పేట్ లో ఆమె మాట్లాడుతూ సైదాబాద్, చార్మినార్, అంబర్ పేట్ మండలాల్లో 238 మందికి అంగన్వాడి టీచర్లు పనిచేస్తున్నారని తెలిపారు. అందులో 15 మంది ఇంకా రిటైర్మెంట్ అవుతున్నట్టు తెలిపారు.

## కోరుట్లలో పెద్దమ్మ తల్లి బోనాలు



**కోరుట్ల, జులై 7 (నిఘా న్యూస్):** కోరుట్ల పట్టణ అయిలాపూర్ రోడ్ లో గల పెద్దమ్మతల్లి దేవాలయంలో బోనాల పండుగ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బోనం ఎత్తుకొని అందర్నీ ఆకర్షించారు.అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దయవల్ల ఈ ప్రాంత ప్రజలందరూ పంటలు సమృద్ధిగా పండి,సుఖ సంతోషాలతో ఉండాలని ఆఅమ్మవారినివేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గకాంగ్రెస్పార్టీఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, మ్యాకల నర్సయ్య,కో ఆప్షన్ మెంబర్ రెంజర్ల కళ్యాణి, ఏంబేరి సత్యనారాయణ, దండవేని వెంకట్, తుపాకుల బాజన్న, పాతర్ల సత్యం,నేమూరి భూమయ్య, ఈరవత్రిని దశరథం, చింత రూప లత, అశోక్, ఎడ్ల నవీన్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, పెద్దమ్మతల్లి దేవాలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.



**సైదాబాద్ లోని సింగరేణి కాలనీ బాంబే క్వార్టర్స్ డ్రైనేజీ సమస్య రోజు రోజుకి పెరుగుతోంది. మురుగు నీటితో దోమలు వ్యాప్తి చెందడం వలన స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. డెంగ్యూ, సీజనల్ వ్యాధులతో ఆసుపత్రి పాలవుతున్నారు. ప్రజా ప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.**

*–సైదాబాద్, జులై 7 (నిఘా న్యూస్):*

## రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షునిగా బాల్ రాజ్



**బాలాపూర్, జులై 7 (నిఘా న్యూస్):** మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీ ఫేస్ -1 అధ్యక్షునిగా సిరూర్ బాల్ రాజ్ ఎన్నికయ్యారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్ష ఎన్నికలు బ్యాలెట్ పద్ధతి ద్వారా నిర్వహించగా, ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్, కోశాధికారిగా రాంప్రసాద్ లను కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మీర్ పేట్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఆమె అభినందిస్తూ, కాలనీ సమస్యలపై తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, నూతన కమిటీ కాలనీ వాసులందరిని కలుపుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బాల్ రాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటువేసి గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధికి అందరి సలహాలు స్వీకరిస్తానని కాలనీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి, సీనియర్ నాయకులు సిద్దాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి



**వనపర్తి, జులై 7 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరారు. ఆదివారం డబుల్ బెడ్రూం కాలనీలో లబ్ధిదారులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కాలనీలో మిషన్ భగీరథ నీళ, వీధిలైట్లు, సీసీ రోడ్లు, అంగన్వాడి సెంటర్, రేషన్ షాపు, బస్తీ దవఖానతో పాటు పారిశుధ్య పనులు చేపట్టాలని కోరారు. మంచినీటి సౌకర్యం ఒకటవ బ్లాకు నుండి 12వ బ్లాకు వరకే ఉందని, మిగతా బ్లాక్ లకు కూడా మంచినీటి సరఫరా వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కాలనీలో సమస్యలు అధికంగా ఉండడంతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మునీరుద్దీన్, మండ్ల రాజు ఎండి.నిరంజన్, సాయిలీల, పెద్ద ఖాజా, వినోద్ శరత్, ఖాజా సిద్దయ్య, రవికుమార్ ఆచారి, వెంకటయ్య హాలీల్, కురుమూర్తి, చందు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీని సన్మానించిన మిత్ర బృందం



**నిర్మల్/లోకేశ్వరం, జులై 7 (నిఘా న్యూస్):** మండలంలోని గ్రామానికి చెందిన అబ్దుల్లాపూర్ ఎంపీటీసీ తోట ఇందిరా గంగాధర్ 2019 నుండి 24 వరకు ఎంపీటీసీ గా తమ విధులను నిర్వహించి ఇటీవల పదవీ విరమణ పొందిన సందర్భంగా 1998-99మిత్ర బృందం తనతో చదువుకున్న స్నేహితులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విఠల్ కాంబ్లె,గిర్మయి దేవన్న, దెబ్బడి అంజయ్య, క్యామ దేవేందర్, దెబ్బడిసురేందర్ ముత్యం, పోశెట్టి, కమ్మరి శ్రీను, ద్యావలా గంగాధర్, విట్టల్,అంగరి భూమాననందం, కమ్మరి శ్రీనివాస్, కల్లెడ సాయన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమూల్యమైనా సేవలకు అభినందనలు తెలియజేసారు.

## విద్యార్థి చదువుకు కాంగ్రెస్ నేతల సాయం



**మోత్కూరు, జులై 7 (నిఘా న్యూస్):** మోత్కూర్ పట్టణంలోని పద్మశాలి కాలనీకి చెందిన నిరుపేద విద్యార్థిని పసునూరి సోనీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.తన కాలేజీ ఫీజులకు గత సంవత్సరం ఎన్నో ఇబ్బందులు పడ్డానని తన చదువుకు ఆర్థికంగా సహకరించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన ఆదివారం ఐదు వేలు బాలాజీ జిన్నింగ్ మిల్ ప్రొప్రైటర్ అగమాటి రాంరెడ్డి రూ.10 వేలుసోమేశ్వర ఆర్ఎంసి ప్లాంట్ యాజమాన్య సభ్యుడు బిట్ల బాబు 10 వేలు రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లింగాల జైపాల్ రెడ్డి, నిరుపేద విద్యార్థిని చదువు కు అందించారు. ఈ కార్యక్రమంలో ఏథుల్లా సుదీర్ రెడ్డి,ఎడమ నర్సిరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకుడు పైళ్ల నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకట్ గౌడ్,పురుగుల నర్సింహ ఎండి.సమీర్, కొనతం నరేందర్ రెడ్డి,మూల నర్సింహ తదితరులున్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

### బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము



**వనపర్తి, జులై 7 (నిఘా న్యూస్):** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దామని బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. ఆదివారం జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల సందర్భంగా బిజెపి నాయకుడు మోహన్ సాగర్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని 22వ వార్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదని, కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన ముద్దుబిడ్డ జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. అఖండ భారతదేశానికి దేశ ఐక్యతకు నాంది పలికిన గొప్ప మేధావి ముఖర్జీ అన్నారు. దేశంలో మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చిందంటే కారణం పూర్వం సిద్ధాంతాలతో కూడిన జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు ముఖర్జీ వల్లనే అని అన్నారు. ప్రధాని మోడీ పిలుపుమేరకు పూల చెట్లు పండ్ల మొక్కలను నాటడం జరిగిందని చెప్పారు. రాబోయే కాలంలో వనపర్తిలో కాంగ్రెస్ పార్టీ మనుగడ లేకుండా పోతుందని మున్సిపాలిటీని కైవసం చేసుకునే దిశగా బిజెపి అడుగులు వేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, వార్డు ప్రజలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సై మృతికి కారకులను శిక్షించాలి



**సిద్దిపేట, జులై 7 (నిఘా న్యూస్):** భద్రాది కొత్తగూడెం జిల్లా పరిధిలోని అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న శ్రీరాం శ్రీనివాస్ మృతికి కారణమైన నిందితులను వెంటనే శిక్షించాలని దళిత సంఘర్షణ సమితి, డి ఎస్ ఎస్, బిడిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని దళిత సంఘర్షణ సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కుంభాల రమేష్ ఇలా అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ కులహీనుడన్న భావనతో చులకనగా చూస్తూ, సీఐ జితేందర్ రెడ్డితో పాటు, కానిస్టేబుల్ సన్యాసినాయుడు, సుభాని, శేఖర్, శివ నాగరాజులు హేళనగా మాట్లాడుతూ మానసికంగా వత్తిళ్లకు గురి చేయడంవల్లే శ్రీరాముల శ్రీనివాసులు బలన్మరణానికి పాల్పడ్డాడని అందుకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటు ఎస్టీ ఎస్టి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బి డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు దెబ్బేట ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ చేపట్టి, మృత్యుడు ఎస్ఐ శ్రీనివాసు కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కొరారు. దేశంలో సమాజానికి ధైర్యం ఇచ్చే ఓ పోలీస్ అధికారి పరిస్థితులే ఈ విధంగా ఉంటే సామాన్య పౌరుల పరిస్థితి ఏంటని అన్నారు. గతంలో కూడా పై అధికారుల వత్తిడివల్ల క్రింది స్థాయి అధికారులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు లేకపోలేదని, ఇంకా అదే పరిస్థితులు నెలకొంటున్నాయంటే పాలకులు దళితుల ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఇలాంటి వత్తిళ్లతో చంపుతున్నారని మండిపడ్డారు. ఎస్ ఐ శ్రీనివాసు మృతికి కారకులైన వారు ఎంతటి వారైనా సరే రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని, లేనియెడల డి ఎస్ ఎస్ బి డి ఎస్ ఎఫ్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎండి రజాక్,బి ఎఫ్ టి యూ జిల్లా కన్వీనర్ శివరాత్రి శ్రీనివాస్,డి ఎస్ఎస్ సిద్దిపేట టౌన్ సహాయ కార్యదర్శి గుండబోయిన సతీష్, బి డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు షడిమెల డేవిడ్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**సిద్దిపేట, జులై 7 (నిఘా న్యూస్):** క్రీడాకారులు ఉత్సహంతో కలిసి కట్టుగా ముందుకు వెళ్తెనే క్రీడల్లో ఉన్నత స్థాయిలోకి చేరుకొంతరని తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఫాల్గుణ, సిద్దిపేట స్పోర్ట్స్ కన్వీనర్ పాల సాయిరాం అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గోల్డెన్ బ్యాంక్విట్ హాల్ లో సిద్దిపేట ఫుట్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గన్ని తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఫాల్గుణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా వ్యవహరించి, ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రాంగారి గణేష్, ప్రధాన కార్యదర్శిగా అక్బర్ నవాబ్ ఉపాధ్యక్షులుగా సుగుణకర్ రెడ్డి హరిశ్ గౌడ్, నగేష్ జాయింట్ సెక్రటరీగా గా రాంగారి నర్సింలు, ట్రేజరర్ గా మాజిన్, ఎక్సక్యూటివ్ మెంబెర్స్ గా లక్ష్మి నారాయణ రెడ్డి, చక్రపాణి గౌడ్, సాజిద్ పాషా, గోవర్ధన్ రెడ్డి, అజర్ పాషాకు పలు సూచనలను చేశారు. క్రీడల్లో వచ్చే ఆటుపోట్లను ఆత్మ విశ్వాసంతో ఎదుర్కొన్నప్పుడే మనం జాతీయ స్థాయి వరకు చేరుకొంటామని, క్రీడల్లో మన ఉత్సహన్ని చూసి ఇతరులు ఆదర్శంగా తీసుకొని నిలవాలని అన్నారు.అనంతరం ఫుట్బాల్ అసోసియేషన్ నూతన కమీటికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి ఫుట్బాల్ క్రీడాకారులు వచ్చేలా కృషి చేయాలన్నారు. సిద్దిపేట జిల్లాలో అద్భుతమైన వసతులు ఉన్నాయని వాటిని సరైన పద్దతిలో వినియోగించుకొని ముందుకు సాగాలన్నారు. అన్ని విధాలుగా మీకు అండగా ఉంటానని అన్నారు. ఈనెల 15 వ తేదీ నుండి 29 వ తేది వరకు సిద్దిపేటలో జాతీయ జూనియర్ గర్ల్స్ ఫుట్బాల్ క్యాంప్ ను నిర్వహిస్తామని, ఇందులో ఎంపికైన క్రీడాకారులు కర్ణాటక లోని బెల్గవి లో జరిగే జాతీయ స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ లో పాల్గొంటారని తెలిపారు. పాల సాయిరాం మాట్లాడుతూ సిద్దిపేటలో అన్ని క్రీడాకారుల అసోసియేషన్ సభ్యులు కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం నూతన కమిటీని శాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, మల్లేశం, కనకయ్య, ప్రవీణ్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మూత్రపిండాల పని తీరుపై అవగాహన కలిగి ఉండాలి

### జనరల్ మెడిసిన్ డాక్టర్.గాయత్రి



**వికారాబాద్, జులై 7 (నిఘా న్యూస్):** మూత్రపిండాల మహత్తర పనితనంను అనుసరించి, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మూత్రపిండాల వ్యవస్థ గురించి జనరల్ మెడిసిన్ డాక్టర్ గాయత్రి స్పష్టంగా వివరించారు. మానవ శరీరంలోని చెత్త, వ్యర్థ పదార్థాలను బయటికి పంపించడం మూత్రపిండాల ప్రధాన పాత్ర అని వెల్లడించారు. అదేవిధంగా రక్తాన్ని వృద్ధి చేసి, శుద్ధిచేసి, హార్మోన్లను ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రో లైట్స్ ను సమతుల్యంగా ఉండడానికి సహాయపడుతుందని తెలిపారు. అటువంటి ఘనత కలిగిన మహత్తర మూత్రపిండాలకు అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు, నిర్లక్ష్యం చేస్తే మనం దీర్ఘకాలికంగా అనారోగ్య సమస్యలతో బాధపడే పరిస్థితి దాపురిస్తుందని జనరల్ మెడిసిన్ డాక్టర్ గాయత్రి వెల్లడించారు. మూత్రం పోసే సమయంలో అధికమంట, నొప్పి రావడం, అనేకసార్లు మూత్రం వచ్చినట్లు అనిపించడం, మూత్రం తక్కువగా రావడం, మూత్రం ఎరుపు రంగులో ఉండడం, చలి జ్వరం రావడం, కళ్ళ నొప్పులు, ముఖం వాయడం, నీరసం, ఆయాసం, వంటి లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయవద్దని వారు సూచించారు. పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించి డాక్టర్ల సూచనల మేరకు వైద్య సేవలు పొందడం ఉత్తమమైన మార్గం అని హితవు పలికారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో డయాలసిస్ కేంద్రంలో మూత్రపిండాల వ్యాధితో వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. మూత్రపిండాలకు (కిడ్నీలకు) అనారోగ్య లక్షణాలు కలిగినప్పుడు నిర్లక్ష్యం చేస్తే జరిగే అనారోగ్య పరిణామాలను వివరించారు. వ్యాధి స్థాయిని బట్టి ప్రాథమిక దశలో అయితే, మాత్రలతో, ఔషధాలతో వ్యాధిని నయం చేయడం జరుగుతుందన్నారు. కొందరికి కొన్ని రోజులపాటు డయాలసిస్ కేంద్రంలో రక్తాన్ని శు ద్ధి చేసి ఆరోగ్యవంతులుగా తయారు చేయడం జరుగుతుందన్నారు. వ్యాధి తీవ్రతరం అధికమైతే డయాలసిస్ కేంద్రంలో రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియ కొనసాగించవలసిన పరిస్థితి దాపురిస్తుందని హెచ్చరించారు. మూత్రపిండాల వ్యాధులు అధికంగా తీవ్రతరమైతే కిడ్నీలను మార్పిడి చేయవలసి వస్తుందని పేర్కొన్నారు. తద్వారా జీవన ప్రమాణం పెరుగుతుందన్నారు. కావున మూత్రపిండాలకు (కిడ్నీలకు) ఎటువంటి అనారోగ్య సమస్యలు ఏర్పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను సూచించారు. నీరు అధిక మోతాదులో త్రాగాలన్నారు. రోజుకు నాలుగు లీటర్ల వరకు నీరు త్రాగడం అలవర్చుకోవడం ఉత్తమమని సూచించారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుకోవాలని వెల్లడించారు. రక్తపోటుతో ఉన్న ప్రజలు రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. పైన సూచించిన అనారోగ్య లక్షణాలు ఏవైనా కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొందడం మంచిదని హిత బోధ చేశారు. ఆరోగ్య నియమావళి పాటించి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## డాక్టర్లను సన్మానించిన ఎమ్మెల్యే




**తాండూరు, జులై 7 (నిఘా న్యూస్):** తాండూరు లయన్స్ క్లబ్ వారి గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవం పురస్కరించుకుని తాండూరు పట్టణ కేంద్రంలోని మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్ లో నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారి సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి డాక్టర్ యం. జయప్రసాద్, డాక్టర్ సంపత్ కుమార్ ను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులను రొంపల్లి సంతోష్ ను, గాజుల వీరప్రసాద్ ను పూలమాలలతో శాలవలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమళ్, లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఉపాధ్యాయుడి సాయం



**పెద్దపెల్లి, జులై 7 (నిఘా న్యూస్):** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన తూండ్ల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. రమేష్ ఒక ప్రైవేట్ సంస్థలో వాచ్మెన్ గా పనిచేస్తూ మరణించడంతో వారి కుటుంబానికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. వీరి పరిస్థితిని గమనించిన ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆదివారం మృతుడు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నిత్యావసర సరకులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ నిరుపేద కుటుంబాలకు సహాయం చేయాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు. సామాజిక సేవ చేయడం వల్ల అంతులేని ఆత్మ సంతృప్తి మిగులుతుందని, 'మానవ సేవయే మాధవ సేవ' అనే నానుడిని పాటిస్తూ నిజమైన వ్యక్తులుగా జీవించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. పాఠశాలోని పిల్లల్లో కూడా సేవా భావాన్ని పెంపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు తూండ్ల అరుణ, అనుముల రమేష్, కుటుంబ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

## బాలాపూర్ లో ఎమ్మార్పీఎస్ వేడుకలు




**బాలాపూర్, జులై 7 (నిఘా న్యూస్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని బాలాపూర్ మండలంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొర్రా రవి మాదిగ ఆధ్వర్యంలో ఘనంగాఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దండోరా ఉద్యమం 1994 జులై 7 నా ఈదుముడి గ్రామంలో మొదలైన ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున మాదిగ దండోరా నాయకులు కార్యకర్తలు కలిసి జెండా ఆవిష్కరణ నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రంగారెడ్డి జిల్లా మాదిగ దండోరా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆనంద్ మాదిగ, మండల ఇంచార్జ్ తొట్ల శ్రీనివాస్ మాదిగ మస్కూరి శ్రీశైలం మాదిగ, సీనియర్ నాయకులు తిమ్మని గిరీష్ మాదిగ నేరుడు శ్రీరాములు మాదిగ, ఇబ్రహీం అంజయ్య మాదిగ ఆవుల కుమార్ మాదిగ శ్రీధర్ మాదిగ ఈర్లపల్లి కిష్టయ్య మాదిగ, ఆదిలా అమరేష్ మాదిగ, చింతల చిన్న మాదిగ శ్రీశైలం మాదిగ, డీకే నరసింహ మాదిగ, జనార్ధన్ మాదిగ, దండోరా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గం



**సిద్దిపేట, జులై 7 (నిఘా న్యూస్):** చిన్నకోడూరు మండల జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తుమ్మల తిరుపతి, ఉపాధ్యక్షులుగా నిరుగొండ జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల బాలేష్, కార్యదర్శిగా మిట్టపల్లి భరత్ కోశాధికారిగా గాజుల రవి సలహాదారులుగా మిట్టపల్లి శ్రీనివాస్ బోయిని మధు కోడి లక్ష్మణ్, గూడ ఇంద్రసేనారెడ్డి కార్యవర్గ సభ్యులుగా సుంచు మహేష్ గోవిందారపు యాదగిరి, బుచ్చెల్లి రవి, పోతరాజు శంకర్, సుంచు గణేష్, గొల్లపల్లి మధు, మాతంగి రంగరాజు, గుడిసె ప్రభు తదితరులు ఎన్నికయ్యారు.



రాజేంద్రనగర్ నియోజకవర్గం టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు.

*–రాజేంద్రనగర్, జూన్ 7 (నిఘా న్యూస్):*

## జోగి కులస్తులు ఐక్యతతో ఉండాలి

### జోగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరహరి




**తాండూరు, జులై 7 (నిఘా న్యూస్):** జోగి కులస్తులు ఐక్యతతో ఉండి, ప్రభుత్వం ద్వారా తమకు వచ్చే హక్కులను సాధించు కోవాలని జోగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరహరి పిలుపునిచ్చారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని రామ మందిరం ఫంక్షన్ హాల్ లో జోగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరహరి అధ్యక్షతన నూతన జిల్లా, మండలాల అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో జోగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరహరి మాట్లాడుతూ జోగి కుల సంఘం ప్రజల బలోపేతానికి తాను అహర్నిశలు కృషి చేస్తానని భరోసా కల్పించారు. జోగి కుల సంఘం ప్రజలందరూ ఆర్థికంగా ఎదిగి, సమాజంలో ఉన్నతి సాధించాలని కోరారు. అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జోగి కుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు, జిల్లా సభ్యులు, మండల స్థాయి సభ్యులు, వివిధ మండలాల నుంచి జోగి కుల సంఘం ప్రజలు అధిక మొత్తంలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## మేడ్చల్ లో వ్యక్తి మిస్సింగ్



**మేడ్చల్, జులై 7 (నిఘా న్యూస్):** మేడ్చల్ లో ఒక వ్యక్తి కనిపించకుండా పోయిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది.జై చంద్ర రెడ్డి తన యొక్క తండ్రి అయినటువంటి ప్రభాకర్ రెడ్డి వయసు 55 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం రాఘవేంద్ర నగర్ కాలనీ మేడ్చల్ లో నివాసం ఉంటున్నారు. శనివారం రాత్రి 9 గంటలకు ఇంట్లో అందరూ నిద్రపోయి ఉదయం లేచి చూసేసరికి తన తండ్రి కనిపించడం లేదని కుమారుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.నిద్రపోయే సమయంలో తన యొక్క తండ్రి లుంగీ, షర్ట్ వేసుకొని ఉన్నాడని తెలుగు మాట్లాడతాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదు పైన పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కావున ఎవరికైనా ఇతని వివరాలు తెలిసిన యెడల మేడ్చల్ పోలీస్ స్టేషన్ మొబైల్ నెంబర్ 9490 617 160 లేదా 8712 66 32 81కు తెలపగలరు.

## వివేకానంద కాళిమందిర్ ఆధ్వర్యంలో రథయాత్ర



**రాజేంద్రనగర్, జులై 7 (నిఘా న్యూస్):** శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పంచాయతీ పరిధిలోని హైదరాబాద్ బెంగాలీ స్వర్ణ శిల్పి వివేకానంద కాళిమందిర్ ఆధ్వర్యంలో రథయాత్ర ఫౌండేషన్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నకూట్ ఉత్సవ్ హరినాథ్ సంకీర్తన్ రక్త దాన శిబిరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆలయ ప్రాగంణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరమును పర్యేక్షించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్.అనంతరం ఆలయ ధర్మకర్తలు బుక్క వేణుగోపాల్ ని శాలువాతో సత్కారించి జ్ఞాపికను అందచేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నానావల్ల కుమార్ యాదవ్,బిజెపి నాయకులు ఎలాగని నగేష్ గౌడ్, మెండే కుమార్,పర్వతం వినోద్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలనీ దేశానికి వెన్ను ముక్కలాంటి రైతన్నలకు ఏ ఆటంకం కలగకుండా వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని గోల్కొండ జగదాంబిక అమ్మవారిని కోరుకోవడం జరిగిందని బిజెఎంపి మేయర్ ఎం.లత గౌడ్ అన్నారు. ఆశాడ మాసంలో తొలి బోనాని అందుకునే గోల్కొండ జగదాంబికా అమ్మవారికి వడిబియ్యం పోసి మొక్కును తీర్చుకున్నారు. ప్రజల క్షేమంగా ఉండాలని కోరుకున్న మేయర్ దంపతులు.

*–రాజేంద్రనగర్, జులై 7 (నిఘా న్యూస్):*

# మేడ్చల్ లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు




**మేడ్చల్, జులై 7 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు రవి మాదిగ ఆధ్వర్యంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరులైన అమర వీరులందరికీ నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం గత 30 సంవత్సరాల క్రితం ప్రారంభమైనప్పుడు కేవలం 6 మందితో కూడిన సభ్యులతో ఉంటూ నేడు లక్షలాది మందితో ఎమ్మార్పీఎస్ కృష్ణ మాదిగ నేతృత్వంలో ముందుకు సాగుతుందని వారన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగలకే కాకుండా దేశంలో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ముందుగా స్పందించే నాయకుడు మందకృష్ణ మాదిగని, ఎమ్మార్పీఎస్ ఉద్యమం పేరుతో ఎన్నో ఉద్యమ పోరాటాలు చేస్తూ అందుకు అనుగుణంగా ఎన్నో ఫలితాలను సాధించడం జరిగిందని అన్నారు. అందులో ముఖ్యంగా చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్లు ప్రభుత్వమే చేయాలని సంకల్పంతో ఉద్యమించడంతో దానికి ఫలితంగా ఆరోగ్యశ్రీ అనే పథకం ఏర్పడిందని, అదేవిధంగా ఆకలి కేకల పోరుయాత్ర పేరుతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం ఇవ్వాలని కృష్ణ మాదిగ పోరాట ఫలితంగా నేడు ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం చొప్పున వస్తున్నాయని తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ లు పెంచాలని డిమాండ్ తో కృష్ణ మాదిగ అనేక సభలు సమావేశాలు నిర్వహించి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంతో నేడు వారందరికీ పింఛన్ పెరిగిందని కూడా వారు గుర్తు చేశారు.ఏబిసిడి వర్గీకరణ జరిగితేనే మాదిగలకు ఉపకుల అందరికీ న్యాయం జరుగుతుందని మందకృష్ణ పోరాటం చేస్తున్నారని కూడా ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తప్పకుండా ఏ బి సి డి వర్గీకరణ సాధించి తీరుతామని కూడా వారు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుండ భానుచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గుండ్లపోచంపల్లి అధ్యక్షులు రవి మాదిగ, ముక్కిడి గళ్ళ మహేష్, డప్పు నర్సింగరావు, డప్పు కృష్ణ, జనార్ధన్, శ్రీనివాస్, వెంకటేష్, మల్లికార్జున్ మహేష్, సురేష్, చింటూ సత్యనారాయణ, రాజు బాలేష్, నవీన్, శ్రీకాంత్, జోగోల్ల సురేష్, నవీన్ చింటూ, ముక్కిడిగల చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల కతీతంగా అభివృద్ధికి కృషి

### ఖమ్మంలో ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం, జులై 7 (నిఘా న్యూస్):** రాజకీయ పార్టీలకతీతంగా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, అందరివాడిగా ఉండి తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నగరంలోని వీడీవోస్ కాలనీలో సాయిబాబా దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరిలోని ఫోర్త్ ఎంప్లాయిస్ చర్చిని సందర్శించి అక్కడ ప్రార్థనలు చేశారు.ఆ తర్వాత సీపీఎం, సీపీఐ(మాస్ లైన్) ప్రజాపంథా జిల్లా కార్యాలయాలకు వెళ్లి ఎన్నికలప్పుడు తనకు మద్దతునిచ్చి భారీ విజయానికి సహకరించినందుకు ఆ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు ఎంపీకి స్వాగతం పలికారు.అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ తన గెలుపును అందరి విజయంగా భావిస్తానని కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్, రైతాంగ సమస్యలను ఈ సందర్భంగా ఎంపీ దృష్టికి తీసుకురాగా జిల్లా మంత్రులతో సంప్రదించి త్వరితగతిని పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, మిక్కిలినేని నరేందర్, సీపీఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, సుబ్బారావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, బషీరుద్దీన్, డాక్టర్ భారవి, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, గుర్రం అచ్చయ, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, బందెల వెంకయ్య, సీవై.పుల్లయ్య, శివలింగం, కమ్మ కోటి నాగేశ్వరరావు, పుసులూరి నరేందర్ ఝాన్సీ, ఆజాద్, కే.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా కార్మికులకు.. కనీస సౌకర్యాలు కల్పించాలి



### ఉత్సహంగా కార్మికుల మహాసభ

**కొత్తగూడెం, జులై 7 (నిఘా న్యూస్):** కొత్తగూడెం మున్సిపల్ శాఖ పరిధిలోని కిన్నెరసాని నీటిపథకం విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు మున్సిపల్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో కిన్నెరసాని వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రథమ మహాసభ ఆదివారం కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్ అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని, వీరి శ్రమకు తగిన వేతనం అమలు చేయాలనీ, క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో అనారోగ్యం పాలుకాకుండా యూనిఫామ్ అందజేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మహాసభలో ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, కార్మికులు గోపి సురేష్ కార్మికుల పాల్గొన్నారు. అనంతరం యూనియన్ నూతనక కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రబెల్లి శంకర్, ఉపాధ్యక్షులుగా శివకుమార్, చాట్ల శైలు, ప్రధాన కార్యదర్శిగా రఫీ, సహాయ కార్యదర్శులుగా నాగభూషణం, కోశాధికారిగా మధుకర్ రెడ్డితో పాటు మరో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# ఘనంగా బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట



**పెద్దపల్లి, జులై 7 (నిఘా న్యూస్):** ఓదెల మండలం లోని గూడెం గ్రామంలో ఆదివారం అత్యంత వైభవంగా శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు స్వయంగా బోనాలు ఎత్తుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామంలోని ప్రతి వీధి సందడి వాతావరణంతో నిండి పోయింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు తమ సాంప్రదాయ నృత్యాలు, పాటలతో కార్యక్రమాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. విజయ రమణారావు ప్రసంగిస్తూ, శ్రీ బిరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపనతో గ్రామానికి మంచి జరుగుతుందని, గ్రామస్తుల ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. అంతేకాక, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం అనంతరం అన్నదానం ఏర్పాట్లు చేయబడినాయి, అందులో గ్రామస్తులందరూ ఆహారం స్వీకరించారు. ఈ విధంగా బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. వచ్చిన కళాకారులు తమ సాంప్రదాయ నృత్యాలు, పాటలతో కార్యక్రమాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. విజయ రమణారావు ప్రసంగిస్తూ, శ్రీ బిరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపనతో గ్రామానికి మంచి జరుగుతుందని, గ్రామస్తుల ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. అంతేకాక, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం అనంతరం అన్నదానం ఏర్పాట్లు చేయబడినాయి, అందులో గ్రామస్తులందరూ ఆహారం స్వీకరించారు. ఈ విధంగా వీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమం అనంతరం అన్నదానం చేశారు. అందులో గ్రామస్తులందరూ ఆహారం స్వీకరించారు. ఈ విధంగా బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఎమ్మెల్యేను కలిసిన వీరశైవ సమాజం



**ఏ ఎస్ రావు నగర్, జులై 7 (నిఘా న్యూస్):** కాప్రా వీర శైవా సమాజం నూతన కమిటీ అధ్యక్షుడు ప్యాట జ్ఞానేశ్వర్, గౌరవ అధ్యక్షులు యావపురం విశ్వనాథం ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కమిటీని పరిచయం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కమిటీ సభ్యులను సత్కరించి, వీరశైవుల సాధకబాదలు తెలుసునని అన్నారు, అదేవిధంగా వీరశైవుల అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగా ఈశ్వరయ్య, కోశాధికారి కత్తి శివానంద్, ఉపాధ్యక్షులు ఉత్పత్తి శ్రీశైలం, నమస్కరి శివ, సిద్దేశ్వర్, సహాయ కార్యదర్శులు శంభు లింగం, కార్యానిర్వహక కార్యదర్శిలు మటమ్ శివకుమార్, కే ప్రవీణ్, జగదీష్, కొప్పునూరు రాజేష్, యావపురం రవి, షాపూర్ నగర్ వీరశైవులు బి నాగరాజు గౌడ, రుద్రకుమార్, అమర్నాథ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వార్తా పత్రిక ప్రారంభం



**వలిగొండ, జూలై 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో ఆదివారం జై భీమ్ సేన కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వార్త పత్రికను ప్రారంభించారు. ఈ సందర్భంగా జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య మాట్లాడుతూ గోపరాజుపల్లి గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం వార్తాపత్రికను ప్రతిరోజు జై భీమ్ సేన ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుందర్ రావు, గ్రామ పంచాయతీ కారోబార్ వనం జనార్ధన్ ,గ్రామ పెద్దలు పాలకూర్ల యాదయ్య, ఏనుగుల గంగయ్య పైళ్ళ యాదయ్య, సంగిశెట్టి కిష్టయ్య,గ్రామ నాయకులు ఏనుగుల సత్తయ్య, పొలెబోయిన శేఖర్, మేడి కుమార్, జై భీమ్ సేన ఆర్గనైజింగ్ సెక్రటరీ నీలం నరేందర్, జనరల్ సెక్రెటరీ సంగిశెట్టి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మొక్కలు పంపిణీ




**దమ్మపేట, జూలై 7 (నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అటవీ వ్యవసాయ శాస్త్ర విభాగనికి చెందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ వి రామాంజనేయులు సహకారంతో దమ్మపేట మండలం రాచూరుపల్లి గ్రామంలోని రైతులకు ఆగ్రో మోడల్ ప్లాంటేషన్ కొరకు జామాయిల్ మొక్కలను గిరిజన ఉప పథకం క్రింద సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా జామాయిల్ మామిడి మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. జామాయిల్ ను జంట సాల్ల పద్దతిలో వేసి అంతర్ పంటలుగా మొక్కజొన్న, పెసర ,మినుము, బొబ్బర, వేరుశనగ మొదలగు పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని రైతులను తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్ ఎస్ జి ఎస్ సంస్థ సిబ్బంది ఏ పి ఓ సుంకర రంగారావు, సి ఓ శంకర్, సి ఓ రమేష్, సి ఓ ముత్యాలరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో ఎమ్మార్పీఎస్ వేడుకలు



రాజేంద్రనగర్ జులై 7 (నిఘా న్యూస్): ఎమ్మార్పీఎస్ 30 ఏండ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని రాజేంద్రనగర్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేసి ఎమ్మార్పీఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వనం నర్సింహ మాదిగ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ శంకర్ రావు మాదిగ మాట్లాడుతూ మాదిగ ఉపకులాల మనుగడ కోసం జాతిని ముందుకు నడుపుతూ ఏబిసిడి వర్గీకరణ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మంద కృష్ణ మాదిగ జన్మదినము సందర్భముగా ఆయనకు మాదిగ జాతి మొత్తం శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. వికలాంగులకు పెన్షన్లు చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ లాంటి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ పెద్దలతో పోరాడి వీటి అమలుకు అహర్నిషలు కృషిచేసిన మందకృష్ణ మాదిగకే ఈ ఘనత దక్కుతుందన్నారు.గడ్డం సమేల్ మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగ నాన్నగారి రామచందర్ మాదిగ, లింగని కృష్ణ మాదిగ, పోతురాజు యాదయ్య మాదిగ,డా.శ్రీరాములు మాదిగ పరంజ్యోతి మాదిగ,ఎడ్లకాడి సూర్యం మాదిగ, ఆదిరాల శ్రీనివాస్, అప్పరెడ్డి గూడెం మహేందర్ మాదిగ, సికందర్ మాదిగ, ఎడ్లకాడి చంద్ర శేకర్ మాదిగ, కందుకూరి యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్వంత నిధులతో రోడ్లని, బిల్లులు పెట్టేందుకు యత్నం



## టీపీసీసీ అధికార ప్రతినిధి తోటకూర వజ్రేష్ యాదవ్

**ఘట్ కేసర్, జూలై (నిఘా న్యూస్):** ఓట్ల కోసం స్వంత నిధులతో రోడ్లు వేస్తున్నట్లు ఎన్నికల ముందు ప్రకటించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి గెలిచిన తర్వాత బిల్లుల వసూళ్లకు పాల్పడుతున్నట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి తోటకూర వజ్రేష్ యాదవ్ విమర్శించారు. మండల పరిధి కాచవానిసింగారం గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో మేడ్చల్ జడ్పీ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, ఘట్ కేసర్ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మలకు పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రజా సంక్షేమాన్ని మరిచి దోపిడి, కబ్జాలకు పాల్పడ్డారన్నారు. అధికార దాహంతో ఉన్న మల్లారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచేందుకు ప్రతి గ్రామంలో స్వంత నిధులతో సీసీ రోడ్లు వేస్తున్నట్లు చెప్పి నేడు బిల్లులు పెట్టి వసూలు చేసుకునేందుకు యత్నిస్తున్నాడని చెప్పారు. ఓట్ల కోసం మభ్యపెట్టి గెలిచిన తర్వాత నీవు ఆడే నాటకాలు సాగవని హెచ్చరించారు. ప్రభుత్వ నిధులు ప్రజా సంక్షేమానికే చెందాలని, దుబారా ఖర్చులు చూపెడితే కాంగ్రెస్ కార్యకర్తలు ప్రశ్నించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో యిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మల్లారెడ్డి పంపిణీ చేయకుండా తానే కలెక్టర్ తో చెప్పి వాయిదా వేయించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తెలంగాణ రాష్ట్రం పీకల లోతులో కురుక్కు పోయిందని, అధికారం తప్ప ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోనందుననే ప్రజలు తిరస్కరించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యిచ్చిన హామీలన్ని అమలు పరిచి ప్రజా సంక్షేమానికే పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతు అధికారంలో ఉన్న 4 ఏండ్లు అవస్థలు పడ్డ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక చాల అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో ఘనంగా జగన్నాథ రథయాత్ర



## భారతీయ సంస్కృతి ఎంతో గొప్పది: గవర్నర్ రాధాకృష్ణన్

**మేడ్చల్, జులై 7 (నిఘా న్యూస్):** భారతీయ సంస్కృతి ఎంతో గొప్పదని, ప్రపంచంలోనే ఇతర దేశాలు కూడా మన సంస్కృతిని గౌరవిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు. మేడ్చల్ పట్టణం కిష్టాపూర్ రోడ్ లోని ఓ ఫంక్షన్ హాల్లో ఇస్కాన్ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ రాధాకృష్ణన్, మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, బిజెపి జాతీయ నాయకుడు మురళీధర్, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా ఇస్కాన్ సంస్థ ఏర్పాటు చేసిన జగన్నాథున్ని రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ దర్శనం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ప్రజలు ప్రస్తుతం పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడుతున్నారని ఇది దురదృష్టకరమని పేర్కొన్నారు. ఒకపక్క ప్రపంచంలోని దేశాలు అన్ని భారత సంస్కృతిని ఆచరిస్తుంటే భారతదేశంలో మాత్రం పాశ్చాత్య పోకడలను అనుసరిస్తున్నారని ఇది ప్రమాదకరమైన విషయమని పేర్కొన్నారు. భగవద్గీత 89 భాషలలో అనువదింపబడిందని ఇది మన దేశానికే గర్వకారణం అన్నారు. భారతదేశ సంస్కృతి గురించి పిల్లలకు చిన్నప్పటి నుంచే తెలియజేయాలని సూచించారు. మేడ్చల్ లోని ఇస్కాన్ సంస్థ చేస్తున్న సేవలు అమోఘమని, జగన్నాథ రథయాత్రకు ఈ సంస్థ తన వంతు కృషి చేస్తుందని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, భారతీయ సంస్కరణల పట్ల ఇస్కాన్ సంస్థ విశేష కృషి చేస్తుందని రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. మేడ్చల్ మల్కా. భారతీయ సంస్కృతి సంస్కరణల పట్ల ఇస్కాన్ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు




## జెండా ఆవిష్కరించిన సునీల్ మాదిగ

**మధిర, జూలై 7 (నిఘా న్యూస్):** ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు మండల పరిధి దెందుకూరు గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మార్పీఎస్ జెండాను ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాడు సునీల్ మాదిగ ఆవిష్కరించారు .అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన కులాల ఉద్యమ రథసారథి భారత దేశ చరిత్రలో 30 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ పోరాటం తెలుగు నేల మీద ఈదుములోడిలో పుట్టిందని. మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు. అందరికన్నా అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుందన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం అని అన్నారు. సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనదని అన్నారు. మాదిగ, ఉపకులాల్లో ఆత్మస్థైర్యం. ఆత్మగౌరవానికి నాంది పలికింది.మాదిగ, మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి. అణచివేతకు గురైన కులాల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొందూరు రాజేష్ మాదిగ, గడ్డి కొండ సురేష్ మాదిగ,నవీన్ మాదిగ, మంగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా నుండి కాపాడండి





**అబ్దుల్లాపూర్ మెట్, జులై 7 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని మజీద్ పూర్ గ్రామం ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తుర్కయంజాల్ లో కలిసిన కాలనీ ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సర్వే నం.24 ,26లోని ప్రభుత్వ భూమిని పిఓటి కింద అప్పటి ఎమ్మార్వో రమామని, గ్రామ పంచాయతీ పాలకవర్గం అప్పుడున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాలతో గ్రామ ప్రజలకు ఇందిరమ్మ పథకం కింద పేదలకు 60 గజాల చొప్పున ఇంటి నిర్మాణం కోసం కేటాయించగా కొంత భూమిని( సుమారు 1200 గజాలు) గ్రామంలోని కాలనీ ప్రజల అవసరాలకు కేటాయించడం జరిగిందని అన్నారు. కాలనీ ప్రజల అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూమి ఇప్పుడు కబ్జాకు గురవుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఇట్టి భూమి కాలనీ ప్రజా అవసరాలకు తప్ప ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఎమ్మెల్యే తెలిపినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే రంగారెడ్డికి కాలిని ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారోజు రాజా రామ్ చారి, గుద్దేటి యాదయ్య యాదవ్, కసరగొని వెంకటేష్ యాదవ్, ఎలక రాజు రఘు, తూర్పాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎలా ఉన్నావు

### ప్రకాష్ గౌడ్ భుజం పై చేయివేసి ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు



రాజేంద్రనగర్, జులై 7 (నిఘా న్యూస్): ఎమ్ఎ ప్రకాష్ గౌడ్ ఎలా ఉన్నావు అని తన భుజం పై చేయివేసి ఆప్యాయంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను చిరునవ్వుతో పలకరించిన ఆంద్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. జూబ్లీ హిల్స్ లోని చంద్రబాబు నాయుడు నివాసంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి నూతనంగా ఆంధ్రప్రదేశ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువాతో సత్కరించి పూల బొకెను అందజేసి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్బంగా నారాచంద్రబాబు నాయుడు ప్రకాష్ గౌడ్ తో కాసేపు ముచ్చటించారు.

## భువనగిరి ఎంపీ ని కలిసిన ఎలిమినేటి



**వలిగొండ, జూలై 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎంపీని కలిసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ వెలిమినేటి సురేష్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని పెద్ద అంబర్ పేట లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన రాష్ట్ర కార్యదర్శి ఏనగండ్ల సుధాకర్, భువనగిరి టౌన్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కరీం భాయ్ పాల్గొన్నారు.

## అలరించిన భరతనాట్య ప్రదర్శన




**ఉప్పల్, జూలై 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నిర్మల నృత్యనికేతన్ గురువు విజయ లక్ష్మి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక స్తోత్రం, అన్నమాచార్య కృతి రామదాసు కృతి, సరస్వతి కీర్తన తరంగం, పురందరదాసు కీర్తన, జయదేవ అష్టపడి, పదం, శివ పంకాహ్నారి, మంగళ హారతి అంశాలలో హిమశ్రీ, కావ్య రోషిత, తన్మయి, తన్విత, కీర్తియుక,శ్రీనిధి,సంజన చారిత్రక, సాయి మానస, మనస్వి, సాయి భవాని మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.



తిలక్ నగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీ ఆందోల్ మైసమ్మ అమ్మవారి బోనాల వేడుకలలో పాల్గొన్న కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి, నల్లకుంట కార్పొరేటర్ అమృత, నిర్వాహకుడు గోపాల్ చారి,మురళి తదితరులు.

*–నల్లకుంట, జూలై 7 (నిఘా న్యూస్):*

## ఎంపీని సన్మానించిన కురుమ సంఘం



**కంగ్టి, జూలై 7 (నిఘా న్యూస్):** నూతనంగా ఎన్నికైనటువంటి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ కి కురుమ సంఘం తరపున ఘన సన్మానం చేశారు. సంఘం సభ్యులు కురుమల ఆచారం ప్రకారం గొంగడితో సన్మనం చేసి శుభాకంక్షలు తెలిపారు. అనంతరం సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ కురుమలు అన్నిరంగాలో ఎదగాలని దానికి మేము ప్రోత్సహిస్తామని అన్నారు. కురుమల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యంగా నారాయణఖేడ్ నుండి ఆ కమిటీలో స్థానం కలిపిస్తమని అన్నారు. కురుమ యువత అధ్యక్షులు లోండే నర్సింలు మాట్లాడుతూ కురుమలు ఎదుగాలంటే నారాయణఖేడ్ నియోజకవర్గంలో రాజకీయంగా రెండు జడ్పీటీసీలు రెండు ఎంపిపిలు ఇరవై సర్పంచులు కాంగ్రెస్ నుండి పోటి చెయ్యడనికి సిద్ధంగా ఉన్నారు. వారికి సపోర్టు చెయ్యలన్నారు. దీనికి సురేష్ షెట్కర్ నేనుఎల్లప్పుడు మి అభివృధి కోసం కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లోండే నర్సింలు కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ నారాయణఖేడ్ మండల అధ్యక్షుడు జైపాల్ మనూర్ మండల అధ్యక్షుడు మల్లేష్ నగల్గిధ మండల అధ్యక్షుడు శ్రావణ్ మాజీ సర్పంచ్ నగేష్ గౌరవ అధ్యక్షులు నర్సన్న విఠల్ యువత అధ్యక్షులు అంజీ తుకారాం లక్ష్మణ్ సంతోష్ సంగ్రం సిద్దప్ప సుభాష్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కపాలిని మాత రూపంలో భద్రకాళి దర్శనం



**వరంగల్, జూలై 7 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంబరీ నవరాత్ర మహోత్సవములు ఆదివారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4–00 గంటలకు నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట దీక్షా హోమం జరిపి చతుస్థానార్చన పూర్తి చేసిన అనంతరం తిథి మండల దేవతా యజనంలో భాగంగా అమ్మవారి షట్చేరాలలో జ్ఞాన శక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి కపాలిని మాతగాను క్రియాశక్తిని షోడశి క్రమాన్ని అనుసరించి భగమాలిని మాతగాను అలంకరించి పూజారాధనలు జరిపారు. కపాలిని మాత సృష్టిని అసూరి శక్తుల విధ్వంసం నుండి కాపాడుతుంది. పైశాచిక శక్తులను సంహరించి అసురీ శక్తులపై దేవి శక్తుల విజయ సంకేతంగా రాక్షసుల కపాలాలను మాలగా ధరిస్తుంది. భగమాలిని మాతను బ్రాహ్మి శక్తి అని కూడా అంటారు. ఈ భగమాలిని మాతను ఉపాసించడం వల్ల సత్సంతాన సౌభాగ్యాలు కలుగుతాయి, అంతేగాక విదియ తిధికి అది దేవత అయిన బ్రహ్మ ఉపాసన జరుపబడింది. బ్రహ్మ యజనం కూడా జరిగింది. ఆదివారం కూడా కావటంతో భక్తులు వేలాదిగా అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చారు. వచ్చిన భక్తులకు ఉదయం సాయంత్రం పూజానంతరం ప్రసాద విత్తరణ జరుపబడింది. అమ్మవారిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి దంపతులు ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో ఎంజీఎం హాస్పిటల్ విశ్రాంత సూపర్నెంట్ ప్రఖ్యాత చర్మ వైద్యానికి డాక్టర్ రామచంద్ర ధరక్ తదితరులు హాజరయ్యారు.

## పాలకేంద్రం నిర్వాహకుడికి నోటీసులు




**మేడిపల్లి, జూలై 7 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి అండ్ టి కాలనీలో సి ఎస్ రెడ్డి మిల్క్ పాయింట్ పేరుతో కల్తి పాలను విక్రయిస్తున్న నిర్వాహకుడికి అధికారులు నోటీసులు జారీ చేశారు. సదరు పాలకేంద్రంలో కల్తీ పాలను విక్రయిస్తున్న వ్యాపారస్తునికి మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆహార భద్రత అధికారి నోటీసులు అందజేశారు. అధికారుల నోటీసులో పాలకేంద్రం తెలంగాణ విజయ మిల్క్ ప్రోడక్ట్ అని బోర్డు పెట్టడాన్ని అధికారి ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అలాగే డీప్ ఫ్రీజర్ సూర్య రష్మి కి బహిర్గతమైందని, డీప్ ఫ్రీజర్ అపరిశుభ్రమైన స్థితిలో ఉందని అభ్యంతరం వ్యక్తపరిచారు. గడువు ముగిసిన ఆవు పాలు డీప్ ఫ్రీజర్ లో ఉన్నాయని, అటువంటి అపరిశుభ్రమైన స్థితిలో ఆహారాన్ని తయారు చేసి నిల్వచేయడం వినియోగానికి హానికరం అని అభ్యంతరం వ్యక్తపరిచారు. సదరు అభ్యంతరాలకు ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాల్సిందిగా పాలకేంద్రం నిర్వాహకుడుకి జిల్లా అధికారి జారీ చేసిన నోటీసులో పేర్కొన్నారు. లేనియెడల ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ చట్టం 2006 నియమాలు, నిబంధనలు 2011 ప్రకారం అవసమైన చర్యలు తీసుకోబడతాయని అధికారులు జారీ చేసిన నోటీసులో హెచ్చరించారు.



## ఆత్మహత్య చేసుకున్న రైతు

- ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు
- రెండు లక్షల ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా,జడ్పీ చైర్మన్ కమల్ రాజు, ఎమ్మెల్సీ మధు,సండ్ర హాజరు



**ఖమ్మం, జులై 7(నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాలతో మృతి చెందిన రైతు బోజేడ్ల ప్రభాకర్ కుటుంబానికి న్యాయం జరగాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రతినిధి బృందం అన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రొద్దుటూరు గ్రామంలో బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో రైతు బోజేడ్ల ప్రభాకర్ ఆత్మహత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని మృతిని కుటుంబానికి సర్వత న్యాయం చేయాలని ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. మేము వస్తాం అని తెలిసే వరకు కూడా స్థానిక ఎమ్మెల్యే భట్టికి రావడానికి సమయం లేదు అని, మేము వస్తున్నాం కాబట్టి వచ్చాడు అని దుయ్యబట్టారు. కనీసం బాధిత కుటుంబానికి సహాయం చేయాలి అనే ఇంగితజ్ఞానం కూడా భట్టి విక్రమార్కకు లేదని మండిపడ్డారు. ఈ జిల్లాలో ముగ్గురి మంత్రులలో ఒక్కరికి కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. భట్టి విక్రమార్క బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిందితుల ఇంటికి ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రతినిధుల బృందంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,జడ్పీ చైర్మన్,నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్, ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్,మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఐ జితేందర్ రెడ్డిపై... హత్యా నేరం నమోదు చేయండి

**సమగ్ర విచారణ జరిపి సీఐని పదవి నుండి తొలగించాలి**

**డిబీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సై ఆత్మహత్యకు నిరసనగా ధర్నా**




**హన్మకొండ, జూలై 7 (నిఘా న్యూస్):** అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్ల పై హత్యా నేరం నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ లోని అంబేడ్కర్ సర్కిల్లో డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాసులు ఆత్మహత్యకు నిరసనగా ధర్నా చేశారు. దీంతో సుమారు రెండు కిలోమీటర్ల మేరకు వాహనాలు స్తంభించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. అనంతరం చుంచు రాజేందర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని పోలీసు శాఖలో కుల వివక్ష సిగ్గుచేటని విమర్శించారు. ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి(ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ మాట్లాడుతూ కేసును పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులైన అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో దళిత, సామాజిక, కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు మంద నవీన్, వేల్పుగొండ నర్సింగరావు, మోరే ఐలయ్య, సిలువేరు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్, జూలై 7 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని హంటర్ రోడ్ లో గల సత్యం కాన్వెంక్షన్లో ఆదివారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కరీమాబాద్ 2001- 02 పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు హాజరయ్యారు వారికి విద్యార్థులు శాలువతో సన్మానం చేశారు అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీరు ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని మమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించినందుకు మీకు అభినందనలు తెలిపారు. మీరు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని విద్యార్థులను ఆశీర్వదించారు విద్యార్థులు అందరూ కలిసి చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు తీసుకొని పాటలు పాడుతూ డీజే పాటలతో డాన్స్ చేసి ఆనందోత్సవముగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ హాజరై విజయవంతం చేశారు.

## మానవ హక్కుల పరిరక్షణ సదస్సు విజయవంతం

**విశాఖపట్నం, జూలై 6 (నిఘా న్యూస్):** అల్లూరి జిల్లా పద్మాపురం గ్రామంలో ఉషోదయ రిసార్ట్‌లో శ్యాంప్రసాద్,హెచ్ఆర్సీ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మానవ హక్కుల పరిరక్షణ సదస్సు జరిగింది. మానవ హక్కుల కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ రజతోత్సవాన్ని విశాఖపట్నంలోని హోటల్ మేఘాలయలో జూలై 14న నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్ పాల్గొననున్నారు. దామోదరం సంజీవయ్య విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ నారాయణ ఆధ్వర్యంలో సదస్సు జరగనుంది.



# కఠినంగా మారుతున్న నేరస్తులు.!



- జైలుకెళ్ళినా ప్రవృత్తి మార్చుకోని రౌడీ షీటర్లు
- నిర్బంధం ముగియగానే నేరాల బాట పడుతున్న వైనం
- జైల్లో ఉన్నంత వరకే నేరగాళ్ల ఆగడాలకు బ్రేక్
- వరుస నేరాలకు పాల్పడే రౌడీ షీటర్ల పై తడీపార్ విధిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది

**హైదరాబాద్, జూలై 7(నిఘా న్యూస్):** నేరప్రవృత్తి కలవారిలో మార్పు వస్తుందనే సదుద్దేశంలో నేరస్తులకు గౌరవ న్యాయస్థానం శిక్ష విధించి వారిని జైలు పంపడం జరుగుతుంది. జైలు శిక్షతో నేరస్తుల్లో మార్పు వస్తుందనే తలిస్తే, మార్పు రాకపోగా వారి మనసులు మరింత కఠినంగా మారుతున్నాయి. జైలు నుంచి బయటకు రాగానే నేరస్తులు వరుస నేరాలకు పాల్పడుతూ పోలీసులకు తలనొప్పిగా మారుతున్నారు. ప్రధానంగా మహానగరంలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరుధుల్లో రౌడీషీటర్ల ఆగడాలు మీరిపోతున్నాయి. బెదిరింపులు, సెటిల్ మెంట్లు, రౌడీషీటర్లకు నిత్యకృత్యం మారాయి. వరుస నేరాలకు పాల్పడుతున్న రౌడీలపై పోలీసు ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరిస్తున్న వారు పంథాను మార్చుకోవడంలేదు. అరెస్టులను, జైలు శిక్షలను రౌడీలు ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. మూడు కమిషనరేట్ల పరుధుల్లో జరుగుతున్న వరుస నేరా ఘటనల వెనుక పాత నేరస్థులు, రౌడీషీటర్ల పాత్ర ఉంటున్నదనేది నగ్నసత్యం. ప్రధానంగా వివాదాల్లో ఉన్న భూములు, కాలనీలో నిర్మిస్తున్నఅపార్ట్ మెంట్‌లు, ప్లాట్లు, శివార్లలోని రూ.కోట్ల విలువైన స్థలాల క్రయ, విక్రయాల్లో రౌడీ షీటర్లు జోక్యం చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోని రౌడీలు డబ్బుల కోసం భౌతికదాడులకు తెగబడుతూ సామాన్య ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. నగరంలో పెట్రేగిపోతున్న రౌడీలను కట్టడి చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు వారిపై పీడీ చట్టాన్ని ప్రయోగిస్తున్నారు. ఈ చట్టాన్ని ప్రయోగిస్తే ఏడాది వరకు జైల్లో ఉండాల్సిందే. బెయిల్ కు దరఖాస్తు చేసుకున్నా మంజూరు కాదు. కరుడుగట్టిన రౌడీషీటర్లు, స్నాచర్లు జైల్లో ఉండటంతో నగరంలో నేరాలు చాలవరకు తగ్గుముఖం పట్టుతున్నాయి. అయితే కొంతమంది రౌడీషీటర్లపై పీడీ ప్రయోగం ఏ మాత్రం పనిచేయడం లేదు. ఏడాది పాటు జైల్లో రిమాండ్ ఖైదీగాఉండి విడుదలవుతున్న రౌడీలు తమ ప్రవృత్తిని మార్చుకోవడం లేదు. జైలు నుంచి రాగానే వీరు మళ్లీ నేరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. కొందరు రౌడీషీటర్ల అయితే జైలు శిక్ష అనుభవిస్తూ కోర్టుకు హాజరైన సమయంలోనే ఫోన్లు చేస్తూ సెటిల్ మెంట్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆదేవిధంగా దొంగతనాలు, స్నాచింగ్ లకు పాల్పడుతున్న నేరగాళ్లపై పోలీసు ఉన్నతాధికారులు పీడీ యాక్ట్ ప్రయోగించిన ఫలితం ఉండటం లేదు. దొంగలు, స్నాచర్లు జైలు నుంచి బయటకు రాగానే తిరిగి నేరాలకు పాల్పడుతూ ప్రజల కంటిపై కునుకు లేకుండా చేస్తున్నారు. ఇదిలా ఉండగా వరుస నేరాలకు పాల్పడుతున్న రౌడీ షీటర్ల పై 'తడీపార్'( నగర బహిష్కరణ) విధిస్తే వారిలో కొంతమేర మార్పు రావచ్చనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతుంది. 20ఏళ్ల క్రితం వరుస నేరాలకు పాల్పడిన రౌడీ షీటర్ల పై అప్పటి హైదరాబాద్ కమిషనర్ తడీపార్ విధించడం జరిగింది. కమిషనర్ ఆదేశాల మేరకు సదరు రౌడీషీటర్లు స్థానికంగా ఉన్న ఇంటిని వదిలి హైదరాబాద్ నగరానికి వెలుపల ఉన్న జిల్లా కేంద్రాలలో ఉండాల్సి వచ్చేది. ఈ క్రమంలో వారిపై పోలీసులు నిఘా పెట్టేవారు. ఈ విధానం ద్వారా రౌడీ షీటర్లు స్థానికంగా నేరాలకు పాల్పడే అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుతం జరుగుతున్న నేరాల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని కరుడుగట్టిన రౌడీ షీటర్లపై తడీపార్ విధిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# లంచాల మోజులో టౌన్ ప్లానింగ్





- గ్రేటర్ కమిషనర్ ఆదేశాలు ఆదేశాలు బేఖాతర్
- ఎమ్మెల్యే చివాట్లతో నైనా మారని వంకర బుద్ధి లిఆగని అక్రమ సెల్లార్ల నిర్మాణం

**ఉప్పల్, జూలై 7(నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్-2 లో గ్రేటర్ కమిషనర్ ఆదేశాలు అధికారులు పట్టించుకోవడం లేదు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆగ్రహించి చివాట్లు పెట్టినా అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు. గ్రేటర్ కమిషనర్ సెల్లార్ నిర్మాణాలపై మూడు మాసాల పాటు నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన ఉప్పల్ సర్కిల్ లో యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. చిలుకానగర్ ఉప్పల్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఆదర్శనగర్‌లో అక్రమంగా యదేచ్ఛగా అధికారులు అండదండలతో అక్రమ సెల్లార్ నిర్మాణాల పనులు కొనసాగు తున్నాయి. నిబంధనల ప్రకారం సెల్లార్లు నిర్మించాలంటే మైనింగ్, రెవెన్యూ, ఏహెచ్ గ్రౌండ్ వాటర్, ట్రాన్స్కో తదితర శాఖల అధికారులతో పాటు, టౌన్ ప్లానింగ్ అధికారులు వెరిఫై చేసి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఉప్పల్ సర్కిల్లో జరుగుతున్న ఏ ఒక్క సెల్లార్లకు అధికారికంగా అనుమతులు లేవు. ఎవరైనా ఫిర్యాదు చేసినా, పత్రికల్లో వార్తలు వచ్చినా టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇటీవల కాలంలో నోటీసులు ఇవ్వడం తప్పా ఏ ఒక్క అక్రమ కట్టడాన్ని కూల్చిన దాఖలాలు లేవు. వర్షాకాలం ముగిసే వరకు సెల్లార్ తవ్వకాలు నిలిపివేయాలని, ఇప్పటికే తవ్వి ఉంటే అక్కడ అన్ని జాగ్రత్త చర్యలు పాటించాలని, సాయిల్ బలోపేతం, రిటైనింగ్ వాల్, బారికేడింగ్ తదితర చర్యలు తీసుకోవాలని నిబంధనలు మార్గదర్శకాలు ఉన్నప్పటికిని ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అవేవీ పట్టించుకోవడం లేదు.

అక్రమంగా ఎవరైనా సెల్లార్ తవ్వితే వెంటనే చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఉప్పల్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే విషయమై ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులును వివరణ కోరగా నిర్మాణ శిధిలాల వ్యర్థ పదార్థాలతో సెల్లార్‌ను మూసివేసి చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. అయినప్పటికి యదేచ్ఛగా మూడు రోజులుగా సెల్లార్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# మట్టి స్నానంతో మహా ఆరోగ్యం

**ఆచార్యులు యోగా వంశీకృష్ణ**



**సిద్ధిపేట, జూలై 7 (నిఘా న్యూస్):** మట్టి స్థానంలో మహా ఆరోగ్యం అని ఆచార్యులు యోగా వంశీకృష్ణ అన్నారు. అది యోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వయోలా గార్డెన్ లో యోగా గురువులు బొజ్జ అశోక్, ఎలిగేటి కృష్ణమూర్తి, పెద్ది మనోహర్ ఆధ్వర్యంలో మట్టి స్థానం కార్యక్రమం నిర్వహించారు. మొదట కార్యక్రమానికి హాజరైన వారితో సూక్ష్మ యోగా ఆసనాల సాధన చేయిస్తూ ఉపయోగాలను వివరించారు. మట్టి స్నానం వలన కలిగే ఉపయోగాలను బోధించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారితో మట్టి స్నానం చేయించారు. ఈ సందర్భంగా అది యోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ ఆచార్యులు యోగా వంశీకృష్ణ మాట్లాడుతూ పురాతన కాలంలో నుంచి మట్టి స్నానం ఆచరించే వారన్నారు. ఆధునిక కాలంలో అనేక చర్మ సమస్యలతో ఇబ్బందులకు గురవుచున్నా వారు మట్టి స్నానం ఆచరించడంతో ఉపశమనం లభిస్తుందన్నారు. మట్టి స్నానంతో శరీర ఉష్ణోగ్రత తగ్గించబడడంతో పాటుగా, మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. అది యోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ వ్యవస్థాపకుల సిద్ది రాములు, తుల్జపూర్ వినోద్ ప్రతి నెల నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు మట్టి స్నానం నిపుణులు గురూజీ, శ్రీనివాస్, ప్రభుదాస్, కడవేర్గు రమేశ్ బాబు, కత్తుల బాపురెడ్డి, జూలూరి రవికుమార్, దేవేందర్ గౌడ్, సముద్రాల శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, రామచంద్రం, కూతురు రాజిరెడ్డి, శ్రీనివాస చారి, నాయిని సంజీవరెడ్డి, శ్రీహరి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రం, రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం అది యోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ శిక్షకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# వ్యక్తిగత విమర్శలతో కాలం గడుపుతున్న ఎమ్మెల్యే

- 25 కోట్ల నిధుల మంజూరులో 8 శాతం కమిషన్ ఎవరికి పోయింది
- బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్



**వనపర్తి, జూలై 7(నిఘా న్యూస్):** వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మెఘారెడ్డి ఉనికి కోల్పోతూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై అక్కసు వెళ్లగక్కు తున్నారని, వ్యక్తిగత విమర్శలు చేస్తున్న కుసంస్కారి మేఘారెడ్డి అని బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మండిపడ్డారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నందిమల్ల అశోక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి అచ్చంపేటలో నిరంజన్ రెడ్డి పై చేసిన వ్యక్తిగత దూషణలపై తీవ్రంగా మండిపడ్డారు. ఎన్నికల ముందు నుండే ఇవే ఆధారరహిత ఆరోపణలు చేస్తూ విజయం సాధించారని, వందల కోట్ల అభివృద్ధిపై ప్రజల దృష్టిని మరల్చి కేవలం వ్యక్తిగత దూషణలు విమర్శలు చేసి విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. ప్రజల తీర్పును శిరసా వహించి నిరంజన్ రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధానపరమైన నిర్ణయాలపై విమర్శలు చేస్తున్నారని చెప్పారు. కానీ ఎన్నికలు పూర్తి అయి ఎనిమిది నెలలు కావస్తున్నా సమయాన్ని వృధా చేస్తూ ఢిల్లీ, హైదరాబాదులకు పరిమితమై పైరవీలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని, లేదంటే టూరిజం అధ్యయనం పేరిట మిగతా ఎమ్మెల్యేలతో కలిసి విహారయాత్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో పెండింగ్ పనుల కోసం కృషి చేస్తున్న చిన్నారెడ్డిని చూసి తట్టుకోలేక ఒత్తిడికి గురై ఉనికిని చాటుకోవడానికి ఏదో ఆధారం లేని ఆరోపణలు చేస్తూ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు విద్యా హబ్ చేయడానికి ప్రతిపాదనలు పంపి మంజూరైనట్లు బిల్డప్ ఇచ్చారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఆరోగ్యకరమైన పోటీ పెట్టుకుని అభివృద్ధిలో పోటీపడిన ఎమ్మెల్యేలను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసి చూపించాలని,నిరంజన్ రెడ్డి కేవలం రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు, పార్టీ ఫిరాయింపుల పట్ల ఆయన వైఖరి మాత్రమే ప్రస్తావించారని, కానీ మీరు దానికి సమాధానం చెప్పకుండా నిరంజన్ రెడ్డి కబ్జాదారు, గన్మెన్లను వదిలి ఎక్కడికి పోయారో నాకు తెలుసు అంటూ కావాలని మాట్లాడి ప్రజల్లో చులకన కావద్దని, హుందాగా ఉండాలని ఆయన సలహా ఇచ్చారు. ఇటీవల నియోజకవర్గంలో పెండింగ్ పనుల బిల్లులు 25 కోట్లు మంజూరు చేయించి ఎనిమిది శాతం కమిషన్లు తీసుకొని ఆరు శాతం మంత్రులకు కప్పం కట్టి రెండు శాతం కమిషన్ ఎక్కడికి పోయిందో రాజీవ్ చౌరస్తాలో చర్చిద్దామని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గంధం పరంజ్యోతి, నాగన్న యాదవ్, గిరి, చిట్యాల రాము, తోట శ్రీను, కృష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దివాన్ చెరువు... పంచాయతీ కార్యదర్శి పదవికి డిమాండ్






**కోరుకొండ, జూలై 7 (నిఘా న్యూస్):** ఇదేదో రాంగోపాల్ వర్మ సినిమా అనుకుంటున్నారా కాదు కానీ అలాంటిదే ఈ పంచాయితీ ఉమ్మడి తూ గో జిల్లాలోనే అత్యంత డిమాండ్ ఉన్న పంచాయితీ. ఈ పంచాయితీకి రావడానికి ఎందరో వారి ప్రయత్నాలు చేస్తుంటారు. వారిలో ఒక కార్యదర్శి గత ప్రభుత్వంలో గత ఎమ్మెల్యేకు అత్యంత విశ్వాస పాత్రుడుగా పనిచేసి సదరు ఎమ్మెల్యే మీద నమ్మకంతో ఖచ్చితంగా ఎన్నికల్లో విజయం సాధిస్తాడని సుమారు అయిదు లక్షలు పందాలు వేసి చేతులు కాల్చుకున్నట్లు భోగట్టా అదేవిధంగా జగన్ మళ్లీ సీఎం అవుతాడని మరో మూడు లక్షలు పందెం వేసి ఇదికూడా పోగొట్టుకున్నట్లు మండలంలో ప్రచారం జరుగుతుంది. ఇప్పుడు ఈ విషయం గురించి ఆరా తీయగా సదరు పంచాయితీ కార్యదర్శి ఇప్పుడు మళ్ళీ అదే పంచాయితీలో రెగ్యులర్‌గా పోస్టింగ్ కోసం ఇప్పటి ఎమ్మెల్యే అనుచరులకు తాయిలాలు ఇస్తూ ఎమ్మెల్యేని ప్రసన్నం చేసుకోవడం కోసం వారికి ప్రతి రోజూ రాజమహేంద్రవరం లోని స్టార్ హెటల్ లో ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటినుండి విందులు వినోదాలు ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యదర్శి తన దగ్గర పనిచేసే ఉద్యోగులుపై దురుసుగా ప్రవర్తించారని ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు రాత్రి పూట మద్యం మత్తులో ఫోన్ చేసి వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మూడు పంచాయితీల్లో పని చేస్తూ అక్రమార్జనకు అలవాటు పడి లాలాచెరువులో అత్యంత విలాస వంతమైన భవనం నిర్మించుకున్నారు. విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ మళ్ళీ వ్యూహం పన్ని ఇప్పటి ఎమ్మెల్యే నీ ప్రసన్నం చేసుకుని మళ్ళీ దివాన్ చెరువు పంచాయితీ కార్యదర్శిగా ఉండడం కోసం పది నుండి పదిహేను లక్షలు ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం.

## ఎస్సై మృత దేహంతో రాస్తారోకో

**అశ్వరావుపేట సిఐడి సస్పెండ్ చేయండి**

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నల్లబెల్లి, జూలై 7 (నిఘా న్యూస్):** ఆత్మహత్య యత్నానికి పాల్పడి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిన అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు సిఐ జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేసి రిమాండ్ చేయాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సై మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. ఎస్సై భార్యకు గ్రూప్ 2 ఉద్యోగం, ఐదు ఎకరాల భూమితో పాటు రాజీవ్ గృహం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏసీబీ కిరణ్ కుమార్ న్యాయం చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నుంచి హామీ వచ్చేవరకు రాస్తారోకో విరమించేది లేదని రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మాజీ జడ్పీటీసీ సభ్యురాలు పెద్ది స్వప్న మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్ బానోతు సారంగపాణి దళిత సంఘాల నాయకులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక హత్య

**ఆందోళన కలిగించిందన్న మంత్రి అనిత**



**అనకాపల్లి, జూన్ 6 (నిఘా న్యూస్):** అనకాపల్లి జిల్లాలో రాంబిల్లి మండలంలో మైనర్ బాలికను అతికిరాతకంగా హత్య చేసిన సంఘటన ఆవేదన కలిగించిందని హెూం మంత్రి అనిత పేర్కొన్నారు. ఆమె అనకాపల్లిలో మీడియాతో మాట్లాడారు. గంజాయి మత్తులో యువత ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. నిందితుడు ఇటీవల జైలు నుంచి విడుదల అయ్యాడని గతంలో మైనర్ను వేధించినట్లు తెలిసింది అన్నారు. నిందితుడికి కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com